కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ మంగళవారం 13 మే 2025
సంపుటి: 15, సంచిక: 36, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ



హైదరాబాద్ మే 12 (నిఘా న్యూస్) గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. దేశంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గవర్నర్ ను కలిసి రాష్ట్రంలో తాజా పరిస్థితులను వివరించారు. ప్రజల భద్రతాపరంగా తీసుకున్న చర్యలను వెల్లడించారు. ఈ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై మే12 (నిఘా న్యూస్) భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో దూసుకెళ్లింది. ఈ క్రమంలో సెన్సెక్స్ ఒక్క రోజులోనే 2975 ..మిగతా 2లో

# భారత్ దాడులతో...
# పరుగెత్తుకొచ్చిన పాక్

## ఉగ్రవాదంపై భారత్ షరతులకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి

- పాక్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంతట తానే తుడిచిపెట్టాలి
- అణ్వాయుధాలతో బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడితే సహించేది లేదు
- తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని సృష్టించాం
- పాక్ విమానాలు గాలిలోకి ఎగరలేని స్థితిని తీసుకొచ్చాం
- పౌరులు, పార్టీలు ముక్తకంఠంతో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలిచాయి
- ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రసంగించిన మోడీ



**టెర్రర్ అండ్ ట్రేడ్, పానీ ఔర్ ఖూన్ ఏక్ సాథ్ నహి చలేగా: ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ మే 12 (నిఘా న్యూస్) ఉగ్రవాదులు కలలో కూడా ఊహించని దెబ్బ కొట్టాం సైన్యానికి సెల్యూట్. ప్రధాని మోదీ ఉగ్రమూకలపై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. 'న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్'కు పాల్పడితే సహించేది లేదని పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు

**ఈ యుగం యుద్ధాలది కాదు, అయినా ఉగ్రవాదం అంతు చూసేదాకా ఊరుకునేది లేదు**



మూడు లక్షల కోట్ల పెట్టుబడులతో...

## లక్ష ఉద్యోగాలు సృష్టించాం

- పలు రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ హబ్‌గా నిలిచిన హైదరాబాద్
- అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ అగ్రస్థానం
- సొనాటా సాఫ్ట్ వేర్ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మే 12 (నిఘా న్యూస్) సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక ఏఐని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణం అన్నారు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ రంగంతో పాటు లైఫ్ సైన్సెస్ రంగం, ఇంకా పలు రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌కు హబ్‌గా మారిందన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ ఉద్యోగులు, యాజమాన్యం, అందరికీ అభినందనలు తెలిపారు.

**అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం**

హైదరాబాద్ ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా ..మిగతా 2లో



## టెస్టు క్రికెట్‌కు విరాట్ కోహ్లీ
# గుడ్‌బై

న్యూఢిల్లీ మే 12 (నిఘా న్యూస్) సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్టు %ఎఅతీఫ్ ఖశీష్ట్రశ్రీఱ% : 14 ఏళ్లు టెస్టులు ఆడాడు. టెస్టుల్లో అత్యధిక స్కోరు చేసిన నాలగువ ఇండియన్ బ్యాటర్. అత్యధిక టెస్టు మ్యాచ్‌లకు కెప్టెన్‌గా చేశాడు. టెస్టు కెప్టెన్‌గా అత్యధిక విజయాలు నమోదు చేశాడు. టెస్టుల్లో ఇండియాను నెంబర్ వన్ స్థానంలో సుదీర్ఘకాలం నిలిపాడు. ఆస్ట్రేలియాలో తొలిసారి టెస్టు సిరీస్‌ను అందించిన ఘనతను సొంతం చేసుకున్న విరాట్ కోహ్లీ ఆ టెస్టు ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. సోషల్ మీడియా ద్వారా తన రిటైర్మెంట్‌ను ప్రకటించాడు.

## లక్షల మందికి స్ఫూర్తి విరాట్ కోహ్లీ

రిటైర్మెంట్‌పై తెలుగు రాష్ట్రాల సీఎంల స్పందన 2

ఈటలకు పదవులు రాకుండా...

## అడ్డు పడుతున్న కిషన్ రెడ్డి

- బీజేపీలో ఇమడలేక కేసీఆర్ వైపు చూపులు
- కేటీఆర్ ఈటల ప్రసంగాలు ఒకే మాదిరిగా ఉంటున్నాయి
- మీ కులం ఏదో ప్రకటించండని సవాల్ విసిరిన టీపీసీసీ
- పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్ మే12 (నిఘా న్యూస్) మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం ..మిగతా 2లో



నర్సులు రోగుల పాలిట

## మాతృ మూర్తులు

పలువురు నర్సులను సత్కరించిన పవన్ కళ్యాణ్ 2

బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో...

## 20 మంది నక్సలైట్ల మృతి



లక్షా 75 వేల ఎకరాలను...

## కుదవ బెట్టే యత్నం చేస్తున్న రేవంత్

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ మే12 (నిఘా న్యూస్) తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను ..మిగతా 2లో

లంచాలు ఇవ్వండి...

## ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు కట్టుకోండి!

- నాడు అక్రమ నిర్మాణం అని కూల్చివేసిన ప్రభుత్వ స్థలంలో నేడు నిర్మాణాలు
- కబ్జాదారులకు రెవెన్యూ, మున్సిపల్ అధికారుల దర్శకత్వం
- సెలవు రోజుల్లో పండుగ చేసుకుంటున్న కబ్జాదారులు







మేడిపల్లి మే12 (నిఘా న్యూస్) ప్రభుత్వ భూములలో కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేస్తే సహించేది లేదని నాడు స్వయంగా కీసర ఆర్డీఓ ప్రభుత్వ భూములను పరిశీలించి అక్రమ కట్టడాలను కూల్చి వేసిన చోటే నేడు దర్జాగా అక్రమార్కులు నిర్మాణాలు చేపడుతున్నారు. వారికి రెవిన్యూ క్రింది స్థాయి సిబ్బంది ఊతమియ్యడంతో ప్రభుత్వ సెలవు రోజులలో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. వివరాలలోకి వెళ్ళితే మేడిపల్లి మండలం బోడుప్పల్ సర్వే నెంబర్ 63/26 నుండి 63/38 వరకు గల ప్రభుత్వ భూములలో కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారనే ఫీర్యాదు రావడంతో రంగంలోకి దిగిన ఆర్డీఓ, తహసీల్దార్ తో కలిసి ప్రభుత్వ భూమిని పరిశీలించి అక్రమంగా నిర్మించిన ఇండ్లను కూల్చివేయించారు. కానీ కబ్జాదారులు కొన్ని రోజులు అపివేసి వరసగా ప్రభుత్వ సెలవు రోజులలో దర్జాగా అక్రమ కట్టడాలు చేస్తూ రెవిన్యూ అధికారులకు సవాలు విసురుతున్నారు. కబ్జాదారులకు క్రిందిస్థాయి రెవిన్యూ సిబ్బంది సహకరిస్తున్నట్లు సమాచారం. ఇకనైనా తహసీల్దార్ అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు కోరారు.



# భారత్ దాడులతో... పరుగెత్తుకొచ్చిన పాక్



## లక్షల మందికి స్ఫూర్తి విరాట్ కోహ్లీ

### రిటైర్మెంట్‌పై తెలుగు రాష్ట్రాల సీఎంల స్పందన

హైదరాబాద్ మే 12 (నిఘా న్యూస్) టెస్టు క్రికెట్‌కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వీడ్కోలు పలకడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆయన నాయకత్వ లక్షణాలు లక్షల మందికి స్ఫూర్తినిచ్చాయని కొనియాడారు. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**అద్భుత అధ్యాయం ముగిసింది : చంద్రబాబు**

టెస్టు క్రికెట్ నుంచి విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌తో భారత క్రీడా చరిత్రలో ఓ అద్భుత అధ్యాయం ముగిసిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. క్రికెట్‌లో అతడి అభిరుచి, క్రమశిక్షణ చాలా మందిలో స్ఫూర్తిని నింపాయన్నారు. విరాట్ కోహ్లీ దేశానికే గర్వకారణమని, అతడి తదుపరి ప్రయాణం విజయపథంలో సాగాలని ఆకాంక్షించారు.

**విరాట్ పేరు చరిత్రలో నిలిచిపోతుంది: రేవంత్ రెడ్డి**

భారత క్రికెట్ చరిత్రలో 'విరాట్ కోహ్లీ' ఒక గొప్ప పేరుగా నిలిచిపోతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అద్భుతమైన క్రీడా వారసత్వాన్ని కొనసాగించాడని ప్రశంసించారు. అనేక రికార్డులు సృష్టించి, అత్యంత క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. టెస్టు క్రికెట్ నుంచి వైదొలగుతున్నందున.. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

మొదటి పేజీ తరువాయి...

పాయింట్లు జంప్ చేసి 82,429.54 వద్ద ముగిసింది. ఇదే సమయంలో నిఫ్టీ 50 కూడా 872.9 పాయింట్లు పెరిగి 24,830.75 వద్ద స్థిరపడిరది. ఈ భారీ లాభాలు దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో మదుపర్లకు దాదాపు 16 లక్షల కోట్ల రూపాయల లాభాలు వచ్చాయి. ఈ అసాధారణ ర్యాలీకి ప్రధాన కారణం భారత్-పాకిస్తాన్ మధ్య సీజ్‌ఫైర్ ఒప్పందం కుదరడమేనని ఆవిస్తున్నారు. వారాంతంలో కుదిరిన ఈ ఒప్పందం తర్వాత, భౌగోళిక రాజకీయ ఒత్తిడి తగ్గడంతో ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఈ సానుకూల వాతావరణం మార్కెట్‌లో బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచేలా చేసింది. అదనంగా, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒత్తిడి తగ్గడం, భారత్-అమెరికా మధ్య సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించిన ఊహాగానాలు మార్కెట్‌ను మరింత ఉత్తేజపరిచాయి. ఈ రోజు లాభాల్లో ప్రధానంగా బ్యాంకింగ్, ఐటీ, ఎనర్జీ, ఆటోమొబైల్ సెక్టర్లు ప్రముఖంగా రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 6.2శాతం పెరిగి సెన్సెక్స్ ర్యాలీకి సపోర్ట్ చేసింది. దీంతోపాటు ఐఊఎఈ బ్యాంక్, ఒఈఒఈఒ బ్యాంక్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ వంటి హెవీవెయిట్ స్టాక్స్ 4 నుంచి 5 శాతం లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 3.8 పెరిగి 55,200 స్థాయిని తాకింది, ఇది బ్యాంకింగ్ సెక్టార్‌లో బలమైన రికవరీని సూచిస్తుందని చెప్పవచ్చు. ఇదే సమయంలో పీఎస్‌యూ బ్యాంకులు కూడా రాణించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వంటి స్టాక్స్ 5-7శాతం లాభాలతో మెరిశాయి. టూరిజం, హాస్పిటాలిటీ- స్టాక్స్ సీజ్‌ఫైర్ వార్తలతో 4-6 శాతం పెరిగాయి. ఈ ఒప్పందం ఉత్తర భారతదేశంలో పర్యాటక రంగాన్ని పునరుద్ధరిస్తుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ విషయం తెలిసిన విదేశీ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ రోజు 3,500 కోట్ల రూపాయల నికర కొనుగోళ్లను నమోదు చేశారు. ఇదే సమయంలో డొమెస్టిక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు కూడా 2,800 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొన్నారు. ఇది మార్కెట్‌లో బలమైన డిమాండ్‌ను సూచిస్తుంది. కొన్ని కంపెనీలు తమ త్రైమాసిక ఫలితాలతో మార్కెట్‌ను ఆకర్షించాయి. బజాజ్ ఎలక్ట్రికల్స్ తమ నికర లాభం 59.05 కోట్ల రూపాయలకు చేరింది ఈ క్రమంలో రాబోయే త్రైమాసిక ఫలితాలు, ఇఒ వడ్డీ రేట్ల నిర్ణయాలు మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

## నర్సులు రోగుల పాలిట మాతృ మూర్తులు

మంగళగిరి మే12 (నిఘా న్యూస్) వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి...

జారీ చేశారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు.

**సైన్యం సాహసం, పరాక్రమానికి సెల్యూట్**

"గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమానికి నా సెల్యూట్. భారత రక్షణ దళాలు చూపిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందే కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్ర దాడులపై ప్రతి హృదయమూ జ్వలించింది.

**బెంబేలెత్తిన పాక్ చర్చలకు పరుగెత్తుకొచ్చింది.**

"పౌరులు, పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలిచాయి. భారతీయ మహిళల నుదుటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే 'ఆపరేషన్ సిందూర్'. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పుర్, మురిద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణ కోసం ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు



పరిగెత్తుకుంటూ వచ్చారు.

**పాక్ రక్షణ వ్యవస్థలన్నీ ఛిన్నాభిన్నం**

"రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్ భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి.

**భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు**

"ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా మన దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుంది. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసింది. సాంకేతిక యుద్ధంలో భారత్ పరిణతి, ఆయుధ సంపత్తిని ప్రదర్శించింది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలమైనవో.. ఎంత శక్తిమంతమైనవో చాటింది.

**పాకిస్థాన్ బతికి బట్టకట్టాలనుకుంటే.. మోదీ సీరియస్ వార్నింగ్**

"ఈ యుగం యుద్ధాలది కాదు.. ఉగ్రవాదానిది అంతకన్నా కాదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు, దాడులకూ భారత్ వెనుకాడదు. ఉగ్రవాదానికి అన్నపానీయాలు అందించే ఎవరినీ ఉపేక్షించదు. పాక్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంతట తానుగా తుడిచిపెట్టాలి. టెర్రరిజం, చర్చలు రెండూ ఏకాకలంలో ఉండవు. ఉగ్రవాదం, వాణిజ్యం రెండూ ఏకాకలంలో ఉండవు. ఉగ్రవాదం, నీటి పంపిణీ రెండూ ఏకాకలంలో ఉండవు" అని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ గట్టిగా హెచ్చరికలు పంపారు.

## మూడు లక్షల కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు సృష్టించాం

మొదటి పేజీ తరువాయి...

మారింది. మైక్రోసాఫ్ట్, హెచ్ సి ఎల్ టెక్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలు తమ క్యాంపస్‌లను మన వద్ద విస్తరిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే మరోవైపు పరిశ్రమలకు మద్దతిస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది.

**రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు**

డిసెంబర్ 2023 నుంచి ఇప్పటివరకు తెలంగాణకు కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు తేవడంతో పాటు రాష్ట్రంలో లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించాం. 2025లో స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో జరిగిన ఆర్థిక సదస్సులో పాల్గొని తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా నిలిచింది. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతలు, ద్రవ్యోల్బణం ఉద్యోగాల సృష్టి, పన్నుల వసూళ్లలో నంబర్ వన్ గా నిలిచాం. ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీ 66 లక్షల స్వయం సహాయక బృందాల ద్వారా మహిళా సాధికారత, రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోంది. హైదరాబాద్ ట్రాఫిక్ విధుల నిర్వహణలో ట్రాన్స్‌జెండర్ స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఫ్యూచర్ సిటీలో ఏ ఐ నగరం, డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటైన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్ వేదికగా జరుగుతున్నాయి. మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లను రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది.

తెలంగాణ రైజింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం రెండూ జరుగుతున్నాయి. ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నాం. హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారండి. రాష్ట్ర విజయాలను ప్రపంచానికి చూపాలని కోరారు.

**ఇన్వెస్టర్లకు ప్రభుత్వం సహకారం, ప్రోత్సహకాలు**

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనతో పాటు మహిళలు, రైతులు అన్ని వర్గాల వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు రేవంత్ రెడ్డి. దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలుస్తోందని, ప్రజా ప్రభుత్వంలో హామీల అమలు చేసి తీరుతామని చెప్పారు. పెట్టుబడుదారులకు హైదరాబాద్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారిందని ఇన్వెస్టర్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తుందని రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

## ఈటలకు పదవులు రాకుండా అడ్డు పడుతున్న కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ-ఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆయన ఏ కులం అనేది క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాల్కెంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా కేసులు లేవా అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే సీనియర్ నాయకుడివి, సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా, మీ భాష అక్షేపణీయం, ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. ప్రభుత్వం తప్పులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటాం. కానీ, భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్ కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.

## ఢిల్లీ స్థాయిలో బిజెపి బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్

**ధనిక రాష్ట్రం అంటూ షో చేసి ఆగం చేశారు**

**ప్రతిపక్షాల విమర్శలకు ఒక హద్దు ఉండాలి**

**మున్నేరు బాధితులందరికీ రివర్ ఫ్రంట్ కాలనీలో చోటు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి**



ఖమ్మం,మే 12(నిఘా న్యూస్) బీజేపీ,బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలని, ఒకరు స్క్రిప్ట్ రాసిస్తే మరొకరు డెలివరీ చేస్తారని, ఢిల్లీ స్థాయిలోనే మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధ్వజమెత్తారు.సోమవారం ఉదయం మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో జరుగుతున్న రిటైనింగ్ వాల్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక రాష్ట్రం అంటూ గత పాలకులు షో చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే లోగుట్టు మొత్తం బయట పడిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల చిట్టా చూసి బాదేసిందని, దాదాపు 8 లక్షల 19 కోట్ల అప్పు ఉందని వెల్లడించారు.ఆ విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారని, ఈ రోజు ఉన్న పరిస్థితిని కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు తెలియాలనే చెప్పారని అన్నారు. ఇంటి పెద్దగా కుటుంబాన్ని సక్రమంగా నడిపించే ప్రయత్నం చేస్తున్నామని, క్యాన్సర్ సోకితే ఒప్పుకోవాలని బయటకు తెలియకపోతే రోగం ముదురుతుందని పేర్కొన్నారు. ఇదే నిజాన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా ఒప్పుకోవాలని సూచించారు. పొద్దున లేస్తే అధికార కాంగ్రెస్ పార్టీ మీద ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. సీతారామ ప్రాజెక్టు పనులు తాము పూర్తిచేస్తే కాంగ్రెస్ పార్టీ నీళ్లు చల్లుకుంటుందన్న బీఆర్ఎస్ నేతల మాటలకు పొంగులేటి గట్టి కౌంటర్ ఇచ్చారు. 90 శాతం పనులు పూర్తిచేస్తే ఇంకా 40 శాతం పనులు ఎలా మిగిలి ఉంటాయని ప్రశ్నించారు. కనీసం డ్రైరన్ కూడా చేయని బీఆర్ఎస్ నాయకులు మోటార్లు బిగించారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.మేం తప్ప ఎవరూ ఏమి చేయలేదనే బావనలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని, చివరకు గాలిని కూడా మేమే కనుగొన్నామని అంటారేమోనని ఎద్దేవా చేశారు. గాలిని, నీటిని, ప్రజలు తినే ఆహారాన్ని మేమే కనుగొన్నామని అంటే ఎలా అని ప్రశ్నించారు. విమర్శలు చేయాలి తప్పు కాదు. కానీ చేసే విమర్శ సోయీపసొంపుతో ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రెడిట్ రావద్దని విపక్షాలు కుట్రలకు పాల్పడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెరవెనుక ఉండి కొందరు రైతులను ఉసిగొలుపుతున్నారని ప్రతిపక్ష నాయకులపై ధ్వజమెత్తారు. ఎవరెవరు కుట్రలకు పాల్పడుతున్నారో అన్ని విషయాలు అధికారుల వద్ద పూర్తి సమాచారంతో ఉందన్నారు. ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారని, ఇకనైన సక్రమంగా మసలుకోవాలని హితవు పలికారు.

**రివర్ ఫ్రంట్ కాలనీతో భరోసా**

గతేడాది అకాల వర్షాలకు మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో నివాసముండే వేలాది కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని, సీఎం రేవంత్ రెడ్డి సహా అనేక మంది మంత్రులు మున్నేరు బాధితులను పరామర్శించి, ఆదుకుని రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగం చేశామన్నారు. తక్కువ ధరకు వస్తుందని ఇక్కడ భూములు కొనుగోలు చేసి ఇండ్లు కట్టుకున్న పేదలకు రిటైనింగ్ వాల్ తో భరోసా ఉంటుందన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరుగకుండా రివర్ ఫ్రంట్ కాలనీలో చోటు కల్పిస్తామని చెప్పారు. 450 నుంచి 500 ఎకరాల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది రిటైనింగ్ వాల్ నిర్వాసితులకు అందులో స్థానం కల్పిస్తామని చెప్పారు.గత ప్రభుత్వం ఆర్భాటంగా జీవో ఇచ్చి వదిలేస్తే రిటైనింగ్ వాల్ ప్రియారిటీని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెండు వైపులా 17 కిలోమీటర్ల మేర భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. రిటైనింగ్ వాల్ కు రెండు వైపులా డ్రైనేజీ నిర్మాణం చేపడుతామని వెల్లడించారు. మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో భూములున్న ఆసాములు ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదల పక్షాన ఉంటుందన్నారు.



## లక్షా 75 వేల ఎకరాలను... కుదవ బెట్టే యత్నం చేస్తున్న రేవంత్

మొదటి పేజీ తరువాయి...

కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి. ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్ఛ్సేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్ఛ్సేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి, వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు- పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ-జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజ్‌లో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్సేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమ చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ-జీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.

## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో... 20 మంది నక్సలైట్ల మృతి

ఛత్తీస్ గఢ్ మే 12 (నిఘా న్యూస్) ఛత్తీస్ గఢ్, తెలంగాణ సరిహద్దు అడవుల్లో మళ్లీ అలజడి మొదలైంది. కర్రెగుట్టల్లో ఆపరేషన్ కగార్ మళ్లీ మొదలు పెట్టారు. మావోయిస్టుల కోసం భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ వేగవంతం చేశాయి. పాక్, భారత్ యుద్ధం కారణంగా ఆపరేషన్ కగార్ నుంచి కొంతమంది బలగాలను కేంద్రం వెనక్కి రప్పించింది. ఇప్పుడు యుద్ధానికి బ్రేక్ పడటంతో మళ్లీ బలగాలను కర్రెగుట్టలోకి పంపినట్లు తెలుస్తోంది. గత రాత్రి పెద్ద సంఖ్యలో భద్రతా బలగాలు కర్రెగుట్టల్లోకి ప్రవేశించినట్లు సమా చారం. కర్రెగుట్టను మళ్లీ జల్లెడ పడుతున్నాయి భద్రతా బలగాలు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన లోలం



**లోకేశ్వరం, మే 12 (నిఘా న్యూస్):** మండలంలోని జోహార్ పూర్ గ్రామానికి చెందిన మ్యాదరి సాయన్న (58) గత కొన్నిరోజుల నుండి ఆరోగ్య కారణాలతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గం సమన్వయ సమితి సభ్యులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్‌లోలం శ్యామ్ సుందర్ సోమవారం జోహర్పూర్ గ్రామంలో వారి కుటుంబ సభ్యులను కలిసి పరమర్శించారు. వారి వెంట జోహర్పూర్ మాజీ సర్పంచ్ దిగంబర్, సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్, శఉన్నారుతన్న పలువురు నాయకులు ఉన్నారు.

## టీజీ ఈఏపీసీఈటీలో 1222 ర్యాంకు సాధించిన హారిక



**బాలాపూర్, మే 12 (నిఘా న్యూస్):** బాలాపూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దండు హారిక ముదిరాజ్ టీజీ ఈఏపీసీఈటీలో 1222వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దండు గణేష్ విద్యార్థినిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివించిన తల్లిదండ్రులు దండు మహేందర్ అనితలకు కృతజ్ఞతలు తెలిపారు . భవిష్యత్తులో ఉన్నత విద్యలు అభ్యసించి గ్రామానికి మంచిపేరు తేవాలని కోరారు. సమాజంలో కొంత మంది యువత ఈ రోజుల్లో సెల్ ఫోన్లకు, మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును వారే నాశనం చేసుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపైన దృష్టి పెట్టి చెడుదారులకు వెళ్లకుండా జాగ్రత్తపడి వారికి మంచి భవిష్యత్తుని అందించాలని అన్నారు.

## కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్



**ఉప్పల్, మే 12 (నిఘా న్యూస్):** ఉప్పల్‌లోని న్యూ శాంతినగర్ బస్తీలో రూ.55లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితా రెడ్డి సోమవారం స్లాబ్ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మౌనిక ,న్యూ శాంతినగర్ కాలనీ అధ్యక్షులు గంట చెంద్రా రెడ్డి,లఖన్, లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి,సైదులు, చారీ, వెంకటేష్ గుప్తా,కుమార స్వామి, అమర్,సల్ల ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, పరుశురాం, మచ్చ గిరి, ధనలక్ష్మి , భవానీ , రాణి , మమతా , విజయ్ కుమార్,సురేష్, ప్రశాంత్, కుశంగళ సత్తి, అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ, అల్వాల భాస్కర్, ప్రశాంత్, చంద్రశేఖర్ రెడ్డి, జిత్తు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో భవన కార్మిక జేఏసీ ఆవిర్భావం



**నాచారం, మే 12 (నిఘా న్యూస్):** నాచారం లోభవన కార్మిక జేఏసీ ఏర్పాటు బిఎస్‌పి కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నల్లా రాధా కృష్ణ మట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. ఈ పథకాలు పొందాలంటే ప్రతి ఒక్కరు లేబర్ గుర్తింపు కార్డును పొందాలని సూచించారు. ఈ సందర్భంగా భవన కార్మిక జేఏసీ కార్తికేయనగర్, ఎర్రకుంట అడ్డ కమిటీని ప్రకటించారు. కన్వీనర్ గా బొడ్డు శివ అరుణకాంత్, ప్రెసిడెంట్ గా మద్దికుంట్ల వెంకన్న, జనరల్ సెక్రటరీగా తేజవత్ వీరన్న, వైస్ ప్రెసిడెంట్‌గా దావుల సైదులు,జాయింట్ సెక్రటరీగా అవుదొడ్డి అంజయ్య ఉన్నారు. నియామకపత్రం అందజేసినవారిలో నల్లా రాధా కృష్ణ, కనకమేడల రాంబాబు, కరాటే శ్రీరామ్, టి రాజబాబు, కనుకుంట్ల విజయ్, మల్కారీ అశోక్ బాబు ఉన్నారు.

### యలక్ష్మి సీ ఫుడ్స్‌లో...

# సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్

**మొవ్వ, మే 12 (నిఘా న్యూస్):** మొవ్వ మండల కేంద్రంలో ఉన్న జయలక్ష్మి సీ ఫుడ్స్‌లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకత్వం డిమాండ్ చేసింది. రావలసిన నెలల తరబడి జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన చెంది సోమవారం మండల తాహసిల్దార్ దృష్టికి కార్మికులు తీసుకుని వెళ్లడం జరిగింది. అనంతరం తాహసిల్దారు మరియు కూచిపూడి సబ్ ఇన్స్పెక్టర్ కార్మికులు సమస్యలు స్పందించి యాజమాన్యంతో చర్చలు జరిపారు. ఈ విషయం తెలిసి సిఐటియు నాయకత్వం ఫ్యాక్టరీ వద్దకు వెళ్లి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మాకు సకాలంలో యాజమాన్యం జీతాలు చెల్లించడం లేదని, ఫ్యాక్టరీలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, పని ప్రదేశంలో కార్మికులకు ఏదైనా ప్రమాదం సంభవించిన చికిత్స అందించడం లేదని, సుజిత్ అనే కార్మికుడికి ఎనిమిది నెలల నుండి జీతాలు రాలేదని, బబ్బులు అనే కార్మికుడికి నాలుగు నెలల జీతం పెండింగ్లో ఉందని కార్మికులు తెలియజేశారు. మిగతా వారికి రెండు నెలల జీతం రాలేదని ఈ విషయాలపై కార్మిక నాయకులు తహసీల్దారు, సబ్ ఇన్స్పెక్టర్ యాజమాన్యంతో సంప్రదించగా ఫ్యాక్టరీ హెచ్ ఆర్ ధనుంజయ్ వేతనాలకు సంబంధించి కాంట్రాక్టర్లకు 70 శాతం చెల్లించామని మిగతావి కూడా చెల్లిస్తామని చెప్పారు. ఫ్యాక్టరీ అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కృష్ణకు ఇదే సమస్యలపై తెలియజేయగా నేటి మంగళవారం కార్మికులు కాంట్రాక్టర్లను పిలిచి వేతనాలు చెల్లిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కంపెనీలో కార్మికుల పై వేధింపులు అరికట్టాలని , సకాలంలో వేతనాలు వెంటనే చెల్లించాలని, గాయపడిన వారికి యాజమాన్యమే వైద్య సౌకర్యం అందించాలని , కాంటాక్ట్ లేబర్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు నిర్ణయించిన కనీస వేతనం 26 వేలు చెల్లించాలని గ్రాడ్యుటి ఇతర సౌకర్యాలు కార్మికులకు కల్పించాలని మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు అందించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.



యాజమాన్యం స్పందించని పక్షంలో ఫ్యాక్టరీ వద్ద కార్మికులతో కలిసి ఉద్యమం చేపట్టాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ కరిముల్లా, మొవ్వ మండల సిఐటియు నాయకులు కొడాలి శ్రీనివాసరావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు

### బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి



**లోకేశ్వరం, మే12 (నిఘా న్యూస్):** కనకాపూర్, మన్మద్, వివిధ గ్రామాల్లో ఘనంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు సోమవారం అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ పౌర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌతమ్ బుద్ధుని విగ్రహానికి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సంఘ సభ్యులు, మాట్లాడుతూ నేడు అశాంత మయ ప్రపంచంలో మనుషులు శాంతి కోసం పరితపిస్తున్నారు. శాంతిని వెతికే ప్రతి మనిషి బుద్ధిని మార్గానికి రాక తప్పదన్నారు. మనుషులు మధ్య ఉన్న అసమానతలను తొలగించి, సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని కోరుతూ, చల్లని చిరునవ్వుతో బుద్ధుడు పరితపించారని తెలిపారు. బుద్ధుని బోధనలు విస్తృతంగా ప్రసారం చేయాలి,ప్రతి మానవుని మనసులో మమతానురాగా మాలికలిని నింపుదాం. మనుషులు, మనుషులుగా బ్రతుకుదాం, మానవీయత పరిమళాన్ని వెదజల్లుదాం, మనం ఎప్పటికైనా చెడు మార్గాన్ని విడనాడి గౌతమ బుద్ధుని ఆలోచన విధానాన్ని, అంబేద్కర్ అందించిన మార్గాన్ని అనుసరించిన నాడే మన పిల్లల భవిష్యత్తులో బాగుంటుందని తెలిపారు. చదివితే సరిపోదు, చదివిన చదువుని కుటుంబాన్ని పోషించే విధంగా ఉండాలని మహనీయులు నిరంతరం పోరాటాలు చేసి అనేక విధాలుగా మన కుటుంబాల బాగు కోసం కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమములో మాజీ ఎంపీపీ లలిత,భోజన్న,మాజీ సర్పంచ్ లు శేఖర్ రెడ్డి, శంకర్ గౌడ్, అంబేద్కర్ సంగసభ్యులు ప్రశాంత్,గంగన్న,రాకేష్,చిన్న సాయన్న, వీడీసీ క్యాషియర్ భోజారం,ఏ భోజారెడ్డి, పందరి, జుట్టు భూమన్న,పిట్ట రాములు,లింగన్న,సుంక ప్రవీణ్,గైని సాయన్న, శ్రీను,నరేష్, సాయికుమార్, సుధాకర్, ఎల్లన్న,రాజారాం, సుంక రాజు,గడ్చందా అనిల్ తదితరులు ఉన్నారు.

# మే 20న... దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




**బాలాపూర్, మే 12 (నిఘా న్యూస్):** ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వామపక్షాల బాలాపూర్ మండల కార్యదర్శులు పిలుపునిచ్చారు. ఈమేరకు బాలాపూర్ మండలం లెనిన్ నగర్ లోనీ భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో వామపక్షాల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాదయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం కార్మిక సంఘాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని వీటిని వెంటనే రద్దుచేసి కార్మిక చట్టాలను పటిష్టం చేయాలని దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని, ప్రభుత్వ రంగాన్ని కుదించి ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ ఆర్థిక విధానాలు అమలు చేసి కార్మిక రంగాన్ని శ్రామిక వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. సంఘటిత అసంఘటిత కార్మికులందరూ ఏకమై దేశవ్యాప్తంగా 20వ తేదీన జరిగే కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేసి శ్రామిక శక్తిని చాటి చెప్పాలని కార్మిక హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు జర్పుల శివ నాయక్, జాజాల అంజయ్య, రమావత్ చత్రు నాయక్, రమావత్ పాండు నాయక్, సిపిఎం పార్టీ నేతలు శేఖర్ యాదవ్, దాసరి బాబు, యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.

# 3 లక్షల విలువైన గంజాయి పట్టివేత

### మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై దూకుడు పెంచిన ఎక్సైజ్ శాఖ



**ఉప్పల్, మే 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ మల్లాపూర్‌లోని హెచ్‌సియల్ ప్రాంతంలోని ఓ గోదాంలో 106కిలోల గంజాయిని అధికారులు పట్టుకున్నారు ఈ గంజాయి విలువ రూ.53లక్షలుగా అధికారులు అంచనా వేశారు.గోప్యమైన సమాచారం ఆధారంగా డీటీఎఫ్, ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. గోదాం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు ఒడిశా రాష్ట్రం నుంచి కారులో గంజాయి తరలించారని వెల్లడించారు. వారి సమక్షంలో గోదాంలో తనిఖీ చేసిన అధికారులు 2 కిలోల చొప్పున 56 ప్యాకెట్లు, 1 కిలోల చొప్పున 6 ప్యాకెట్లు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడికి అదనపు ఎక్సైజ్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి. దశరథ్ నేతృత్వం వహించారు. మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, ఏఈఎస్ ముకుందరెడ్డి, ఉప్పల్ ఎస్‌హెచ్‌ఓ బి. ఓంకార్, డీటీఎఫ్ సీఐ భరత్ భూషన్, ఎస్సైలు నరేశ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు ఈ దాడిలో పాల్గొన్నారు. మల్కానిగిరి జిల్లా రాంబాబు, మేడ్చల్ జిల్లా

# గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు

### డాక్టర్ బుస్రా ఫాతిమా



**వికారాబాద్, మే 11 (నిఘా న్యూస్):** గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవాలు జరగడానికే ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ బుస్రా ఫాతిమా స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని అంగడి రాయచూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి డాక్టర్ బుస్రా ఫాతిమా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ప్రయోగశాలలో రక్త పరీక్షలు చేయించారు. రక్త పరీక్షల ఫలితాలను బట్టి వైద్య సేవలు అందించి మాత్రలు, ఔషధాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే సుఖ ప్రసవాలు చేసుకోవడం తల్లికి శిశువుకు ఆరోగ్యకరమని హితబోధ చేశారు. అవసరమైన వారికి ఐరన్ సుక్రోజ్ సూదులు ఇచ్చి, ఐరన్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా కాల్షియం మాత్రలు, బి కాంప్లెక్స్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. గర్భిణీ స్త్రీలు డాక్టర్ల సూచనల ప్రకారం క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం, ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. గర్భిణీ స్త్రీలు 102 నెంబర్ వాహనాన్ని సద్వినియోగం చేసుకొని క్రమం తప్పకుండా ఆస్పత్రికి సందర్శించి ఆరోగ్య సేవలు పొందాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు సురక్షితమని గర్భిణీ స్త్రీలకు భరోసా కల్పించారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకుని ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. నర్సుల కు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ

### ఎమ్మెల్యే రామా రావు పటేల్

**భైంసా, మే12 (నిఘా న్యూస్):** భైంసా పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో రామా రావ్ పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళశాల, ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళశాలలో అడ్మిషన్‌ల కోసం ప్రచార పోస్టర్లను విడుదల చేసిన సందర్భంగా అయన మాట్లాడుతూ బైంసాలో పీజీ కళాశాలను ఏర్పాటు, ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ అధ్యాపకులు అడ్మిషన్‌ల కై ప్రచారాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. జిపిఎల్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కేంద్రం ఉష స్కీం కింద ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు వస్తారని,మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తానన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బుచ్చయ్య, అధ్యాపకులు విద్యాభివృద్ధిపై దృష్టి సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు మాట్లాడుతూ ప్రచారానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. కళాశాలలో కోర్సులు, సౌకర్యాల విషయమై చెప్పారు.విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ కై దోస్త్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. పిహెచ్‌డి, ఎం.ఫీల్ చేసిన అధ్యాపకులు ఉన్నారని, కళాశాలలో డిజిటల్ లైబ్రరీ సైతం ఉందని ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ నగేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కేర్ ఆసుపత్రిలో నర్సుల దినోత్సవం




**హైదరాబాద్, మే 12 (నిఘా న్యూస్):** ఇంటర్నేషనల్ నర్సెస్ డే ను పురస్కరించుకొని సోమవారం కేర్ హాస్పిటల్స్ తమ నర్సింగ్ సిబ్బంది సేవలకు కృతజ్ఞతగా మా నర్సులు–మా భవిష్యత్తు–కేర్ ఆర్థిక శక్తి అనే థీమ్ తో వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. మొత్తం నెట్‌వర్క్ ఆసుపత్రులన్నిటిలో ఒకేసారి ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇందులో పిల్లలకు పీడియాట్రిక్ చెకప్‌లు, పోషకాహార సూచనలు, డాక్టర్ కన్సల్టేషన్‌లను అందించింది. కేర్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్ అడ్మినిస్ట్రేషన్ డా.విన్సీ అశోక్ త్రిభువన్ నేతృత్వంలో హైదరాబాద్ కార్పొరేట్ ఆఫీస్‌లో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విశాల్ మహేశ్వరి, గ్రూప్ చీఫ్ మెడికల్ సర్వీసెస్ ఆఫీసర్ డా.నిఖిల్ మాథుర్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ డా.అమిత్ సింగ్, వెస్ట్, సెంట్రల్ ఇండియా రీజినల్ సీఈఓ హరీష్ త్రివేది, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వినోద్ రామణ్ తో పాటు, వివిధ ఆసుపత్రుల హెడ్‌లు డాక్టర్లు పాల్గొని మాట్లాడారు.

## వెంకటాపురంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పూజలు



**ఘట్‌కేసర్, మే 12 (నిఘా న్యూస్):** వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఈవో,అర్చకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం ప్రజలు అందరూ స్వామివారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆయన స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి టీమ్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు మెట్టు నరసింహారెడ్డి, గురు స్వామి దర్శన్, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేట్ డివిజన్ న్యూ పటేల్ నగర్‌లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్యను స్థానిక బస్తీ ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ వెంటనే జలమండలి అధికారులను అక్కడికి పిలిపించి సమస్య శాశ్వత పరిష్కారం నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా నూతన డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, బిఆర్ఎస్ పార్టీ అంబర్ పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, ధరమ్,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, మే 12(నిఘా న్యూస్):



జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఇంజనీరింగ్ విభాగ అధికారులతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమావేశమయ్యారు. సోమవారం క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే అధికారులతో సమావేశమై నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులు, పెండింగ్ పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఈ ప్రశాంతి, ఏఈ నికిత, వర్క్ ఇన్స్పెక్టర్లు రవి నరేందర్ దుర్గ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, మే 12(నిఘా న్యూస్):

## యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చెయ్యాలి

### రాజీవ్ యువ వికాస కమిటీ కన్వీనర్ డిఆర్డిఓ సాంబశివరావు




**శామీర్‌పేట, మే 12 (నిఘా న్యూస్):** రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి అర్హులను ఎంపిక చేసిన జాబితాలను సంబంధిత శాఖల అధికారుల లాగిన్ లోకి పంపాలని రాజీవ్ యువ వికాస కమిటీ కన్వీనర్, డిఆర్డిఓ సాంబశివరావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ విసి హాల్ లోరాజీవ్ యువ వికాస పథకం అమలు పై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలను కన్వీనర్ అందించారు. ఆన్ లైన్ లోని ఎక్సెల్ స్ప్రెడ్ షీట్ లో ఏరోజుకారోజు వెరిఫికేషన్, పెండింగ్ వివరాలు అప్ డేట్ చేయాలన్నారు. 50వేల నుండి లక్ష వరకు దరఖాస్తు దారులకు సిబిల్ వెరిఫికేషన్ అవసరం లేనందున ముందుగా వాటిని పరిశీలించి బ్యాంక్ ల ద్వారా సెలెక్ట్ లిస్టును తెప్పించుకొని, కార్పొరేషన్ లాగిన్‌లోకి పంపాలన్నారు. దరఖాస్తుదారుల ఎంపిక విషయంలో సంబంధిత అధికారుల మానిటరింగ్ తప్పనిసరి అని అన్నారు. ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ దరఖాస్తుదారులను ఆర్థికంగా ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం వెంకటేశ్వరరావు, ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్‌ఈడి బాబు మోసిస్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీ లక్ష్మి, జిల్లా ఉపాధిశాఖాధికారి రాధిక, మత్స శాఖాధికారి తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ ఇమామ్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



**హైదరాబాద్, మే 12 (నిఘా న్యూస్):** ప్రముఖ సంఘ సేవకుడు, మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ సయ్యద్ ఇమామ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అమీర్పేట లోని సంస్థ కార్యాలయంలో సంస్థ సభ్యులు అభిమానులు స్నేహితులు శ్రేయోభిలాషుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇమామ్ జన్మదిన సందర్భంగా మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో పేద రోగులకు వారి కుటుంబ సభ్యులకు అల్పాహారాన్ని అందజేశారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గత వారం రోజుల క్రితం జన్మ దినోత్సవ సందర్భంగా గ్రేటర్ కుటుంబ సభ్యులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించి ఎన్టీఆర్ ట్రస్టుకు అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు చేయూతనిస్తూ ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్ ఎం నర్సయ్య, వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ, డైరెక్టర్లు సిహెచ్ వీరారెడ్డి, జావేద్, శ్రీధర్, బాబురావు, జిలాని భాష, జశ్వంత్ కుమార్, వెంకట్, కమల్, మాధవి, సుధా, కే వెంకటేశ్వర్లు, సోమయ్య, బిక్షపతి, కె ఎన్ రావు, గోపీనాథ్ తదితరులు ఉన్నారు.

### కూటమి ప్రభుత్వంలో..

# కరువైన శాంతి భద్రతలు

- ఎల్లకాలం ఒకరే అధికారంలో ఉండరన్న విషయం గమనించాలి
- వచ్చే ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టనున్న ప్రజలు
- దుర్మార్గాలకు మూల్యం చెల్లించుకోక తప్పదు : జక్కంపూడి



**రాజమహేంద్రవరం, మే 12 (నిఘా న్యూస్):** రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విమర్శించారు. కక్ష సాధింపు చర్యలు మితి మీరిపోయాయని, శాంతి భద్రతలు ఈ ప్రభుత్వంలో దారుణంగా తయారయ్యాయని ఆయన విమర్శించారు. స్థానిక ప్రకాశం నగర్ కార్తికేయ ఎనక్లేవ్‌లోని ఆయన స్వగృహంలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి, వైసిపి నాయకు రాలు విడుదల రజని విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు శోచనీయమన్నారు. పిర్యాదు రిజిస్టర్ కూడా చేయకుండానే వాళ్ళు అనుకున్నదే తడవుగా ఇంటి దగ్గర ఉంటె ఇంటి దగ్గర,ఎక్కడ ఉంటె అక్కడకు వెళ్లి వాళ్ళను లాక్కుని వచ్చే విధంగా ప్రవర్తించడం దారుణ మని రాజా అన్నారు. ఎవరి మెప్పు కోసం,ఎవరి దగ్గర మార్కులు కొట్టేయడానికి ఇలా వ్యవహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థ కూడా ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్లకాలం ఒకరే అధికారంలో ఉండరని, ప్రతి సారి ఇదే ప్రభుత్వం రాదని, ప్రతిసారి ఇదే వ్యక్తి సీఎం స్థానంలో కూర్చోరని, ప్రతిరోజూ ఇదే రకంగా ఉండదని రాష్ట్రంలో ఉన్న ప్రతి పోలీసు అధికారి గ్రహించి నడుచుకోవాలని రాజా అన్నారు. పరామర్శకు విడుదల రజని, ఆమె పిఎ వెళ్లారని, అయితే పి.ఎ ను పోలీసులు తీసుకు పోవడం, ఎందుకు తీసుకెళ్తున్నారని అడిగితే వ్యవహరించిన తీరు దారుణమని ఆయన వాపోయారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులను ఈవిధంగా వాడుకోవడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పి ఎందుకు అమలు చేయడం లేదని రాజా నిలదీశారు. అమ్మఒడి పథకాన్ని తల్లికి వందనంగా మార్చి ఎంతమంది ఉంటె అంతమందికి ఇస్తామని చెప్పి పంగనామాలు పెట్టారని అయన విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇష్టం వచ్చినట్లు విపక్ష నాయకులమీద, కార్యకర్తల మీద వేధింపులకు పాల్పడుతూ సమస్యను పక్కదారి పట్టించడానికి కూటమి ప్రభుత్వం కుయక్తితో వ్యవహరిస్తోందని రాజా విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి మొదలుకుని అన్ని జిల్లాల్లో వైసిపి శ్రేణులను అణచివేస్తూ, వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన వాపోయారు. మాజీ మంత్రి అని గాని, ఒక మహిళ అని గానీ చూడకుండా విడుదల రజని పట్ల సిఐ దౌర్జన్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. పోలీసు డ్రెస్ వేసుకుంటే సుప్రీం అయిపోయినట్లుగా ప్రవరించడం సిగ్గుచేటన్నారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరించే ప్రభుత్వ పెద్దలు, పోలీసులు చట్టపరిధిలోనే ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని గ్రహించాలన్నారు. ఇప్పుడు వ్యవహరిస్తున్న దుర్మార్గ చర్యలకు భవిష్యత్తులో మూల్యం చెల్లుంచుకోక తప్పదని కూటమి పెద్దలు, పోలీసులు గ్రహించాలని ఆయన స్పష్టంచేశారు. ఖచ్చితంగా జవాబు చెప్పాల్సిన పరిస్థితిలో ఉంటారని మర్చిపోవద్దని రాజా హెచ్చరించారు. ఇప్పటికే ప్రజలు విసిగిపోయి ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తిరిగి పట్టడం కట్టడం ఖాయమని ఆయన అన్నారు. ఇప్పటికైనా తప్పుడు కేసులను వెనక్కి తీసుకోవాలని ఆయన హితవు పలికారు. దాడులు,కక్ష సాధింపులు పక్కన పెట్టి ఇచ్చిన హామీలపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు.

# సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె

### వాల్ పోస్టర్ విడుదల చేసిన సిఐటియు నేతలు




**మేడ్చల్, మే 12(నిఘా న్యూస్):** ఈనెల 20న సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మేడ్చల్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ మండల కన్వీనర్ ఎంపి నరేష్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నది. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకొన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4లేబర్ కోట్లను ముందుకు తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్ళుగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళనా, పోరాటాలతో లేబర్ కొడ్లు అమలు ఆలస్యమైనా, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నది. 2025-26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసింది. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది. సామాన్యులపై భారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించింది అని అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా, ఈ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణారహితంగా అమలు చేస్తున్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకొనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు డి. నర్సింగ్ రావ్, వసంత, మల్లేష్, కొమురయ్య, పూజ, కె.నర్సింగ్ రావ్, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ బీరప్ప కళ్యాణ మహోత్సవం

### కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా రెడ్డి



**మహేశ్వరం, అర్బన్ మే 13(నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల పరిధిలోని కొలనుగూడ గ్రామంలో శ్రీ శ్రీ బీరప్ప స్వామి కమరాతి దేవి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరప్ప స్వామి, కమరాతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులమధ్య ఆధ్యాత్మిక శాంతిని పంచుకున్నారు. అనంతరం మహోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ విధమైన సంప్రదాయ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, సాంస్కృతిక విలువలను నిలుపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ,స్థానిక మాజీ సర్పంచ్ గీతేశ్వరి గణేష్ ,బీరప్ప, మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు లక్ష్మీనర్సింహ రెడ్డి,కాకి దశరథ, ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మస్కు బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డైరెక్టర్ పొట్టి ఆనంద్,దేవీలాల్ నాయక్,సామ మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,మస్కు మహేష్,గణేష్ గౌడ్,శంకరి తిరుపతయ్య, రవీందర్ ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు

### ఎన్ హెచ్-65 విస్తరణపై సమీక్ష సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు



**సంగారెడ్డి, మే 12 (నిఘా న్యూస్):** జాతీయ రహదారులవిస్తారణ తోనే దేశ ప్రగతి సాధ్యమావుంతు%శీ%దని మెదక్ బిజెపి ఎంపీ రఘున%శీ%ధన్ రావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యలయం లో 65 (ఎన్ హెచ్-65) విస్తరణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహి%శీ%చారు. ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణతో జిల్లా అభివృద్ధికి బాటలు పడతాయి అన్నారు. బిహెచ్ఇఎల్ రోడ్డు నుంచి పోతారెడ్డిపేట వరకు హైవే విస్తరణ పనుల్లో జాప్యం, భూసేకరణ సమస్యలు, విభిన్న శాఖల సమన్వయ లోపాలు వంటి అంశాలపై ఈ సమీక్షలో చర్చ నిర్వహించారు. జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు పడతాయని,జిల్లా జాతీయ రహదారుల ఏర్పాటుతో పరిశ్రమలు రావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జాతీయ రహదారుల విస్తరణ ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణ సమయం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. సమృద్ధిగా నీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సదుపాయం, సరైన సమాచార వ్యవస్థ ఉన్నట్ల యితే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారం ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జాతీయ రహదారుల నిర్మాణంలో అవసరమైన మట్టిని చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల నుండి ఉచితంగా తీసుకోవడం ద్వారా ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. పనుల్లో జరిగిన ఆలస్యంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటు న్నారని ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, త్వరితగతిన రోడ్ విస్తరణ పనులను పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, ఇంజినీర్లు, మెట్రో, విద్యుత్, అగ్నిమాపక, వాటర్ గ్రిడ్, పంచాయతీ రాజ్,రెవెన్యూ, మిషన్ భగీరథ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే దంపతుల రాహు కేతు పూజ



**కోరుకొండ, మే 12 (నిఘా న్యూస్):** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు సందర్శించి ప్రార్ధన చేయాలని పవన్ కళ్యాణ్ పిలుపులో భాగంగాఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి దేవాలయాన్ని సందర్శించారు. భారత జవాన్లకు దైవ బలం, సంకల్ప సిద్ధి సిద్ధించాలని దేశ శ్రేయస్సు కోసం శ్రీకాళహస్తిలో రాహు కేతు పూజ నిర్వహించారు. అనంతరం వేద పండితులు స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ భారత్, పాకిస్తాను యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశ ప్రజలు సురక్షితంగా ఉండాలని, దేశ త్రివిధ దళాలకు దైవ శక్తి ఉండాలని, సంకల్ప సిద్ధి, మన దేశ నాయకత్వానికి జయం కలగాలని ఆకాంక్షిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు భారత్ విజయ యాత్ర ప్రారంభించడం జరిగిందని. అందులో భాగంగా నేడు శ్రీ కాళహస్తి శ్రీ కాలహస్తీస్వర స్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. మన దేశం ఆర్థికంగా, సైనిక శక్తిగా దృఢంగా ఉన్నా దేవుడి ఆశీస్సులు మెండుగా ఉండాలనే ఉద్దేశ్యంతో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు వివిధ పుణ్య క్షేత్రాల్లో పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఉద్రిక్త వాతావరణం మధ్య విధులు నిర్వహిస్తున్న సైనికులకు అండగా యావత్ దేశ ప్రజలు అండగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం



**లోకేశ్వరం, మే 12 (నిఘా న్యూస్):** మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో లక్ష్మీ నరసింహ ఆలయంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతూ వస్తుందని వారి తెలిపారు. ఈ కార్యక్రమానికి కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురోహితులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 60 ఫిర్యాదులు



**శామీర్‌పేట, మే 12 (నిఘా న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ఇంఛార్జి అదనపు కలెక్టరు హరిప్రియ స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (60)ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి అదనపు కలెక్టరు మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**పెబ్బేరు, మే12 (నిఘా న్యూస్):** నర్సింగ్ సేవల మాతృమూర్తి ఫ్లోరెన్స్ నైటింగెల్ జయంతిని పురస్కరించుకొని ఎంజీఎం, కాకతీయ సూపర్ స్పెషాలిటీ దవాఖానల్లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్లను, సిబ్బందిని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. వారి సేవలు ప్రజలకు ఎంతో అవసరం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పార్వతి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ తిరుపతయ్య ఏఎన్ఎం వెంకటమ్మ ఫార్మసీ ఆఫీసర్ కుమారి డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్ ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు అటెండర్ సూర్య బాబు గౌరీ 108 సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు. సూపర్‌స్పెషాలిటీ దవాఖానలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఫ్లోరెన్స్ నైటింగెల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉచిత వసతులు





ముస్తాబాద్ మండల గోపా అధ్యక్షుడు పరశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే సత్య గౌడ్,అలాగే నూతనంగా ఎన్నికైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి గౌడ్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ గౌడ్, మండల కార్యదర్శి అశోక్ గౌడ్, అంజగౌడ్,రాజు గౌడ్, నవీన్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

- ముస్తాబాద్, మే 12(నిఘా న్యూస్):

## మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశిష్ట మహిళలకు సత్కారం



**చంద్రగిరి, మే 12 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల జడ్పిటిసి నంగా పద్మజ రెడ్డిని మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగునాట క్రియేషన్స్ ఆధ్వర్యంలో పలు రంగాలకు చెందిన మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు నాట క్రియేషన్స్ అధినేత మాదల వేణు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ఘన విజయం మన దేశంలోని మాతృ మూర్తులు అందరికి విజయం అని అన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో ఇద్దరు మహిళలు ముందుండి నడిపించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఎందరో మాతృ మూర్తుల త్యాగాల ఫలితంగా వికసిత్ భారత్ స్వప్నం సాకార మవబోతోందని పేర్కొన్నారు. మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేంద్రగుంట వద్ద పాకాల జడ్పిటిసి నంగా పద్మజ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా మణులు మీనా,నందీశ్వరి, సావిత్రి, స్థానికులతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేజీవీ సరిత,మోటివేషన్ స్పీకర్ సత్యవాణి, కూచిపూడి నృత్యకారిణి స్వామిసోమనాథ్, అక్కినేని హాస్పటల్స్ అధినేత డాక్టర్ మణి అక్కినేని,ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చెందిన శృతి రెడ్డి,ఆదర్శ రైతు ఈశ్వరమ్మతో పాటు పలువురిని సత్కరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి



**వలిగొండ, మే 12(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులను గుర్తించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని సొంత పార్టీ వాళ్లకు ఇండ్లు ఇయ్యడం సరైన పద్ధతి కాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి ప్రభుత్వం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు పెట్టుకున్న వారికి అందరికీ సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా లోన్ మంజూరు చేయాలని వారన్నారు. ఇప్పటికైనా పేద నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస్ పథకం లోన్ లు గుర్తించి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే మే నెల చివరి వారంలో ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

## మూలమలుపుల వద్ద... రోడ్లకు ఇరువైపులా చెట్ల కొమ్మలను తొలగించాలి



**వలిగొండ, మే 12(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామం నుండి పోచంపల్లి వెళ్లే రోడ్డు, చౌటుప్పల్,వర్కట్ పల్లి, భువనగిరికి వెళ్లే మార్గంలో రోడ్లకు ఇరువైపులా భారీగా పెరిగి ప్రమాదాలకు కారణమవుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంగెం నుండి పోచంపల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో మూలమలూపులను పరిశీలించారు. ఈ రోడ్డు మార్గాల్లో భారీగా చెట్ల కొమ్మలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో అనేకమంది ప్రయాణికులు ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి గాయాలపాలయ్యారని ప్రజల ప్రాణాలు పోకముందే అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా మారిన చెట్ల కొమ్మలను తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి భీమనబోయిన జంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి, పన్నాల పాండు రెడ్డి, చేగురి నరసింహ, గ్రామ మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### మండల విద్యాధికారి పోతు ప్రభాకర్



**ధర్మపురిం, మే 12 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో ప్రభుత్వ పాఠశాలలే ప్రగతికి బాటలని ఎస్సెస్సి 2025 ఫలితాలే అందుకు నిదర్శనమని ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు.ధర్మారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం కొలుముల పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ ధర్మారం మండలంలో 2025 ఎస్సెస్సి ఫలితాల్లో మండల పరిధిలోని పాఠశాలలు 98శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించిందన్నారు.మండలం మొత్తంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ముప్పై ఆరు మంది విద్యార్థులు ఐదు వందలకు పైగా మార్కులను సాధించటం గర్వ కారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు నైపుణ్యంతో కూడిన విద్య అందిస్తున్నారని, విశేష అనుభవంతో పనిచేస్తున్నారని తెల్పుటకు ఈ ఫలితాలే ఉదాహరణ అని పేర్కొన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ తమ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు.కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు తమ తమ గ్రామాల్లోని విద్యార్థుల్ని ప్రభుత్వ పాఠశాల్లోనే చదివించేలా ప్రోత్సాహించాలని కోరారు.ఈ సందర్బంలో కొలుముల దామోదర్ పౌండేషన్ వారు ఐదు వందల మార్కులకు పైన సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమంతో పాటు ధర్మారం మండలంలో అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేయటం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కొలుముల పౌండేషన్ వ్యవస్థాపకులు కొలుముల దామోదర్ కు ధన్యవాదములు తెలిపారు. ఎంఈఓ ప్రభాకర్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు క్యాష్ ప్రైజ్ తో పాటు ఐదు వందలకు పైగా మార్కులు సాధించిన ముప్పై ఆరు మంది విద్యార్థుల తల్లిదండ్రులను శాలువా,మొమెంటో లతో సన్మానించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.మండల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శాలువా, మెమంటో లతో ఘనంగా సన్మానించారు.విజయానికి సంకేతంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమానికి వాఖ్యాతగా పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న వ్యవహారించారు.కొలుముల పౌండేషన్ ఇంచార్జి వేల్పుల నాగరాజు,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఈరవేణి రాజకుమార్,కేజీబివి ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి,రామన్న, సత్యం,వసంత,మాలతి, విఠల్, అరుణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నల్లకుంట డివిజన్‌లో ఆక్రమ నిర్మాణాల జోరు



**నల్లకుంట మే 12 (నిఘా న్యూస్)** నల్లకుంట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఆక్రమ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపడుతున్న జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ఈ డివిజన్ పరిధిలో కొంత మంది బిల్డర్లు, భవన యజమానులు జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలను చేపడుతున్నారు. సదరు బిల్డర్లు, భవన యజమానులు జి ప్లస్ టూ పర్మిషన్ తీసుకుని ఐదారు అంతస్తుల భవనాలను ఆపై పెంట్ హౌస్ లను నిర్మిస్తున్నారు అదేవిధంగా ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా భవనాలను రోడ్డుపైకి జరిగే నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాహనాల కోసం వదలాల్సిన పార్కింగ్ స్థలాల్లో సైతం వీరు నిబంధనల విరుద్ధంగా గదులను నిర్మిస్తున్నారు. ప్రధానంగా నల్లకుంట రైల్వే ట్రాక్, బాయమ్మ గల్లీ బీరప్ప టెంపుల్ పక్కన , ఓల్డ్ రామాలయం సమీపంలో జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. జి ప్లస్ టు అనుమతి తీసుకుని ఓ బిల్డర్, ఇద్దరు భవన యజమానులు బహుళ అంతస్తుల భవనాలను, ఆపై పెంట్ హౌస్ లను నిర్మించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఆక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడంలేదని వారు పేర్కొంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతోనే ఈ ఆక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాము ఆక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులు, వారి అనుచరులు టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టకుండా వారిపై తీవ్ర స్థాయిలో వత్తిడి తేస్తున్నారని వారంటున్నారు. ఈ ఆక్రమ నిర్మాణాల విషయంలో స్థానిక కార్పొరేటర్ అనుచరులు కీలకపాత్ర పోషిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో బిల్డర్ లు, భవన యజమానుల నుంచి పెద్ద ఎత్తున వీరికి ముడుపులు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### అరుగుపై కూర్చొని అర్జీలు స్వీకరిస్తూ...

# నేలపై కూర్చొని కష్టాలు తెలుసుకున్న ఎంపీ





### ఆదివాసీ జనంతో మమేకమైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### రూ.2.47 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**అశ్వారావుపేట, మే 12(నిఘా న్యూస్):** పూర్తిగా అటవీ ప్రాంతం. ఖమ్మం నుంచి 160 కిలోమీటర్ల దూరం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నుంచి 34 కి.మీ. దూరం అంతా దట్టమైన ప్రాంతం గుండా పెద్ద వాగు, అనంతారం, చిన్న వాగు,కట్లంవాగు ఇలా వాగులూ, వంకలూ దాటుకొని ఆదివాసీ గూడేల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రాఘురాం రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మారుమూల ఆదివాసీ పేరాయిగూడెం రూ. 1.40కోట్లు, చెన్నాపురంలో రూ. 1.07కోట్లు. మొత్తం రూ. 2.47 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా..పేరాయిగూడెం గ్రామ పంచాయతీ వద్ద అరుగుపై ఎంపీ రఘురాం రెడ్డి కూర్చొని గ్రామసభ నిర్వహించారు. చెన్నాపురం గ్రామంలో గ్రామ సెంటర్ లో సీ సీ రోడ్లను ప్రారంభించి, అక్కడ నేలపై వేసిన పట్టాపై కింద కూర్చొని ఆదివాసీల యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి తన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వేలాది కోట్లను వెచ్చిస్తోందని చెప్పారు. వీటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలి

- వికారాబాద్‌లో 30 కోట్ల నిధులతో 300 పడకల ఆసుపత్రి ప్రారంభం
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**వికారాబాద్, మే 12 (నిఘా న్యూస్):** రోగులకు అందుబాటులో ఉన్నతమైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, వెల్లడించారు. డాక్టర్లు అంకిత భావంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో 30 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన 300 పడకల వైద్య విద్య కళాశాల అనుబంధ ఆసుపత్రిని వైద్య ఆరోగ్య ఆరోగ్య శాఖామంత్రి, స్పీకర్ గడ్డం ప్రసాద్ తో, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, డి. ఎం. ఈ డాక్టర్ నరేంద్ర కుమార్, కలెక్టర్ ప్రతిక్ జైన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. పరిగి పట్టణ కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆసుపత్రిని, 100 పడకల ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిగా నిర్మించడానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అనుసరించి జిల్లాస్థాయి వైద్య ధికారులతో, ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో, హెచ్.ఓడీ లతో, డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వైద్య విద్య కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న బాల బాలికలకు వసతి గృహా నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాస్థాయి వైద్యాధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ లు, డాక్టర్లు, కేంద్ర డ్రగ్స్ కేంద్రం నిర్వాహకులు సమన్వయంతో విధులు నిర్వహించాలని వెల్లడించారు. అవసరమున్న చోట ట్రామా కేర్ కేంద్రాలు, జనాభా సంఖ్యను బట్టి, ప్రజలకు దూరాన్ని బట్టి నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సంబంధిత ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. 108 అంబులెన్స్ సంఖ్య పెంచడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత డాక్టర్లు అంకితభావంతో విధులు నిర్వహించి, రోగులు నగర ఆసుపత్రులకు వెళ్లకుండా కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. పీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ అజయ్ కుమార్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ లు, హెచ్. ఓ. డి లు, జిల్లా పరిధిలోని డాక్టర్లు, జిల్లాస్థాయి అధికారులు, డాక్టర్ గోపాల్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధర్మారంలో బుద్ధ జయంతి వేడుకలు



**ధర్మపురి, మే 12 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో 2587వ బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రపంచ బౌద్ధ పౌర్ణిమ 2587వ బుద్ధ జయంతినీ మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ వద్ద నిర్మించిన బుద్ధుని విగ్రహం వద్ద బుద్ధ ఉపాసకులు బొల్లి స్వామి అధ్యక్షతన జయంతి వేడుకలు నిర్వహించారు.గౌతమ బుద్ధ విగ్ర హానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధుని బోధనలు సమస్త ప్రపంచ ప్రజలలో ప్రపంచానికి శాంతి అహింసా మార్గాన్ని ప్రబోధించిన గొప్ప మానవతవాది, గొప్ప తత్వవేత్త జీవకోటి ప్రజా తత్వాన్ని బోధించిన కరుణ హృదయుడు, కరుణ హృదయం లేని ప్రజ్ఞ నిస్సాయమైనది. ప్రతి మనిషికి మనిషి మీద కరుణ ఉండాలని బోధించిన విశాల భావాలు అవధులు లేని కరున ఉండాలని బోధించారు. అని ఆయన అన్నారు.బహుజన హితాలు బహుజన సుభాయ అని ప్రపంచానికి చాటి చెప్పినారన్నారు.ప్రపంచ ప్రవక్తలలో మొదటి ప్రవక్త గౌతమ బుద్ధుడు అని కొనియాడారు. ప్రతి వ్యక్తి బుద్ధుని బోధనలు చదివి విజ్ఞాన వదంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సి డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, గోనె సత్యనారాయణ, దాగేటి కొమురయ్య,బొడ్డు భూమయ్య, సుందరగిరి పోశెట్టి, బైకాన మల్లమ్మ, పాలకుర్తి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోమాలమ్మ జాతర మహోత్సవం





**జగ్గంపేట, మే 12 (నిఘా న్యూస్):** స్థానిక రాజమండ్రి రోడ్డు గవర్నమెంట్ హై స్కూల్ సోమాలమ్మ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి సప్తమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం అమ్మవారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకాలు, విశిష్ట అలంకరణ, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శత పౌర్ణమి మహా హెూమం నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు ఆలయ కమిటీ సభ్యులు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముమ్మిడివరపు లలిత బాబు, ఆధ్వర్యంలోఅంగరంగ వైభవంగా మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం చేతుల మీదుగా జాతర మహోత్సవములు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ 9 శుక్రవారముల సోమలమ్మవారి ముడుపు పూజ చేసినచో కోరిన కోర్కెలు సిద్ధిస్తాయని మొదటి శుక్రవారం ముడుపు కట్టి అమ్మవారి వద్ద ఉంచి తొమ్మిది శుక్ర వారాలు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి ఆఖరి శుక్ర వారం ఆ ముడుపును పాముల వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, బిజెపి ఇన్చార్జ్ దాట్ల కృష్ణ వర్మ, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డికి కేటీఆర్ నివాళులు

### హాజరైన ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ నేతలు




**హబ్సిగూడ, మే 12 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ నాయకుడు, కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు దివంగత బండారి రాజిరెడ్డి చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దయాకర్ రావు , వేముల ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యే కేపీ. వివేకా నంద గౌడ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ దాశోజు శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తుల ఉమ, గెల్లు శ్రీనివాస్ యాదవ్, చిరుమల్ల రాకేష్, గజ్జెల నాగేష్, వాసుదేవా రెడ్డి, చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు

**వలిగొండ, మే 12(నిఘా న్యూస్):** గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా సోమవారం జహీరాబాద్ మండలంలోని బుచ్చినెల్లి గ్రామంలో నూతన బుద్ధ విగ్రహ ప్రతీష్టాపన చేసి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక మల్లన్న, ఉపాధ్యక్షులు న్యాతకాని ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి వంపు బాబురావు, జిల్లా ట్రైనింగ్ ఆఫీసర్ కూచిమల్ల నాగేష్, మార్సెల్స్ కాశమల్ల శేఖర్, వలమల్ల రత్నయ్య, బోడ విజయ్, దొంతుల రామచందర్, వంపు అశోక్ తేజ తదితరులు హాజరయ్యారు.



# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

### జీహెచ్ ఎంసీ కమిషనర్ ను కోరిన పిఏసి చైర్మన్ అరెక పూడి గాంధీ

**శేరిలింగంపల్లి, మే12 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సకాలంలో నిధులు మంజూరీ చేసి, పనులు పూర్యయ్యేలా చర్యలు తీసుకోవాలని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ జీహెచ్ఎమ్సీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను కోరారు. జీహెచ్ఎమ్సీ ప్రధాన కార్యక్రమంలో సోమవారం కమిషనర్ కర్ణన్‌ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఆరెకపూడి గాంధీ చర్చించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని కోరారు. అభివృద్ధి పనులకు సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని, అందుకు మీ సహకారం అవసరమని కోరారు. రాబోయే వర్షాకాలం లోపు పెండింగ్ పనులు పూర్తి చేయాలని, రోడ్ల పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని, మట్టి రోడ్ల ఉన్న ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అభివృద్ధి పనులలో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు



అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కానీలలో మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని, కాలనీలలో విధి దీపాల నిర్వహణ సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, తక్షణమే విధి దీపాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైన విధి దీపాలను ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని కమిషనర్ కు సూచించారు. కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందిస్తూ మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తాయడంతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ఒక్క మిస్ కాల్‌తో ఇంటి సమస్యల పరిష్కారం



**తిరుపతి, మే 12 (నిఘా న్యూస్):** తిరుపతి నగరంలో ఏ ఇంటికి ఏ అవసరమైనా ఒక్క మిస్డ్ కాల్ ఇస్తే చాలు తిరిగి వాళ్లే కాల్ చేసి మీ ఇంటి సమస్య తెలుసుకుని తక్కువ ధరకే తక్కువ సమయంలోనే వచ్చి సర్వీస్ లో చేసే వెళతారని అన్ని అవసరాలకు స్నీకర్ యాప్ తిరుపతి నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సోమవారం స్నీకర్ యాప్ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య మాట్లాడుతూ బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ ఉద్యోగం చేస్తున్నానని నేను తిరుపతి వాసి కనుక తిరుపతిలో నీ ప్రజలకు సౌకర్యవంతంగా వాళ్ళ ఇంటి అవసరాలకు తక్కువ ఖర్చుతో సేవలందించేందుకు స్నీకర్ యాప్ ను తిరుపతిలో ప్రారంభించ నందుకు ఆనందంగా ఉందని తిరుపతి ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మీ ఇంటి అవసరాలైన ఏసీ సర్వీస్, ఎలక్ట్రికల్ సర్వీసులు, వాటర్ ట్యాంక్ క్లీనింగ్, హౌస్ క్లీనింగ్, ప్లంబింగ్ సర్వీసులు అలాగే టాయిలెట్ క్లీనింగ్ లు కార్ వాషింగ్లు మీ ఇంటి వస్తువులు కొనుగోలు అలాగే మార్పిడి ప్రతి అవసరాలకు 77 99 46 66 84 ఈ నెంబర్ కు ఫోన్ చేసిన లేదా మిస్డ్ కాల్ చిన్న హాయ్ అని మెసేజ్ పెట్టిన వెంటనే వారు వెంటనే మీకు ఫోన్ చేసి మీతో మాట్లాడి మంచి సర్వీసులను తక్కువ ధరకు అందించడంలో ఈ యాప్ ఉపయోగ పడుతుందని తెలిపారు.

## ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రైతుల ధర్నా




**కొలిమిగుండ్లం, మే 12 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నాడు నిరసన చేపట్టారు. రాంకో సిమెంట్ పరిశ్రమ పొల్యూషన్ వల్ల రైతుల పంట పొలాలు దెబ్బ తిన్నాయని వారు ఆవేదన చెందారు. నష్టపోయిన రైతులను గుర్తించి పరిశ్రమ నుండి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ వారు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డికి రైతు సంఘం నాయకులు రైతులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

## బునియాదిగాని కాలువలకు నీటి విడుదల నిలిపివేత

**శామీర్‌పేట, మే 12 (నిఘా న్యూస్):** మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని ఘట్ కేసర్ మండలంలోని ఏదులబాదు మాదారం గ్రామంలోని బునియాదిగాని, కాలువ ఆయకట్టు కాలువ గేట్ల వార్షిక సంరక్షణ పనుల నిమిత్తం జూలై 10 వ తేదీ వరకు వరకు కాలువ ద్వారా నీటి విడుదల తాత్కాలికంగా నిలిపివేయ బడుతుంది. ఈ నేపథ్యంలో కాలువ ఆధారిత సాగు కార్యక్రమాలు నడుపుతున్న రైతు సోదరులు ఈ సమాచారాన్ని గమనించి, తగిన విధంగా వ్యవసాయ కార్యకలాపాలు ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని ఈ వ్యవధిలో పరిరక్షణ పనులకు సహకరించాలని కోరారు.

## సమాచార కమిషన్ సభ్యులుగా భూపాల్



రాజేంద్రనగర్, మే 12(నిఘా న్యూస్): రాజేంద్రనగర్ వాస్తవ్యులు,సీనియర్ న్యాయవాది దేశాల భూపాల్ రాష్ట్ర సమాచార కమిషన్ సభ్యులు గా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది. ఈ సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని దేశాల భూపాల్ ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన,రాజేంద్రనగర్ సీనియర్ జర్నలిస్టులు అప్పరెడ్డి గూడెం భీమయ్య,బాలసుబ్రమణ్యం,శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ నేత శంకర్రావు తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు.

## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**తిరుపతి, మే 12 (నిఘా న్యూస్):** ఏఐవైఎఫ్ జాతీయ17 వ మహాసభలు జయప్రదం చేయండి. సోమవారం పాకాల స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరాములు ప్రకాష్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.మే15 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకి ఎస్ వి హై స్కూల్ గ్రౌండ్ నుండి ఇందిరా మైదానం గ్రౌండ్స్ వరకు ఏఐవైఎఫ్ యువజన సమాఖ్య ర్యాలీ నిర్వహించ బడుతుందని 16, 17, 18 వ తారీఖులలో తుడా సమావేశ స్థలం నందు జాతీయ మహాసభలు నిర్వహిస్తారని ఈ సమావేశాలలో విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల నిరుద్యోగ నిర్మూలనకు దాదాపు వందమందికి పైగా దేశవ్యాప్తంగా ఏ ఐ వై ఎఫ్ నాయకులు తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని కావున అందరూ సమావేశానికి విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అర్జున్, నరసింహ, శ్రీరాములు, శోభన్ బాబు, రుద్రాపతి, వాసు తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




### అన్నదాతలకు అవగాహన

### హాజరైన శాస్త్రవేత్తలు డా. కనకదుర్గ, డా.శ్రీనివాస్

**ముస్తాబాద్, మే 12(నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారీ ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు – అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల వారు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. కనకదుర్గ, డా.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, ఉద్యాన శాఖ అధికారి గోవర్ధన్, ఏఎంసి చైర్మన్ తలారి రాణి,పాక్స్ ముస్తాబాద్ చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బాల్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ రామ్ రెడ్డి,డైరెక్టర్ కొమురయ్య, విటిడిఏ డైరెక్టర్ రాజిరెడ్డి అలాగే పాక్స్ డైరెక్టర్ వెంకట రమణ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు అధిక దిగుబడుల కొరకు చేపట్టాల్సిన అధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలు గుర్తుంచుకోవాలని కోరారు. తక్కువ యూరియా వాడండి – సాగు ఖర్చును తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి – నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి – కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి – భావితరాలకు అందించండి. పంట మార్పిడి పాటించండి – సుస్థిర ఆదాయాన్ని పొందండి,. చెట్లను పెంచండి –పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు తమ తమ సందేహాలు నివృత్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రేవతి, అనుష, సౌమ్య, నరేష్, అఖిల, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బోరేగాంలో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత

### ఎస్పీ రంగ ప్రవేశంతో సద్దుమణిగిన వివాదం

**లోకేశ్వరం, మే 12 (నిఘా న్యూస్):** ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో హనుమాన్ విగ్రహం సమీపాన సోమవారం ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహం ప్రతిష్టించడంతో గ్రామంలో ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామంలోని ఇరు గ్రూపులు రాళ్లతో దాడి చేసుకున్నారు.ఈ దాడిలో పలువురు గాయపడ్డారు. వారిని భైంసా ఆస్పత్రికి తరలించారు. ఈవిషయం తెలుసుకున్న ముధోల్ పోలిసులతో పాటు,నిర్మల్ జిల్లా నుండి ఎస్ఐలు, సిఐలు పోలిసులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. అలాగే నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల వెంటనే తనతో పాటు ఇటీవల మహిళా కానిస్టేబుల్ తో ఏర్పాటు చేసిన శివంగీ టీంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు.దీంతో ఎక్కువ మంది గూమిగూడిన గ్రామ మహిళలను మహిళా పోలిసులు చెదరగొట్టారు. ఎస్పి, అడిషనల్ ఎస్పీ అవినాష్ కూమార్, భైంసా ఆర్టీవో కోమల్ రేడ్డి, తహశీల్దార్ శ్రీకాంత్ రంగంలోకి దిగి ఇరు గ్రూపులను సముదాయించారు.వారు వినకపోవడంతో పరిస్థితి చేయి దాటకుండా ఎస్పీ చాకచక్యంగా వ్యవహరించి వెంటనే సంఘటన స్థలం నుండి తమ పోలిస్ సిబ్బందితో ఇరుగ్రూపులను చెదరగొట్టించారు. సంఘటన స్థలానికి ఎవరిని రాకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు



పోలిసులు తీసుకున్నారు. ప్రభుత్వం భూమిలో అనుమతి లేకుండా ప్రతిష్ఠించిన బుద్ధ విగ్రహాన్ని భారీ పోలీస్ భద్రత మధ్య రెవెన్యూ అధికారులు వెంటనే విగ్రహాన్ని తొలగించి, ముధోల్ తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ గొడవకు కారణం అయిన పలువురిని పోలిసులు అదుపులోకి తీసుకున్నారు. భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో ముధోల్ సిఐ మల్లేష్ తో పాటు భారీ సంఖ్యలో పోలీసులు బోరేగంలో పికెటింగ్ తో పాటు, పోలిస్ బందోబస్తును నిర్వహిస్తున్నారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌ను అవమానించిన మంత్రి



- **గత 14రోజులుగా నిరవదిక సంఘం చేస్తున్న సిహెచ్ఓలు**
- **కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పోరాటానికి సిఐటియు మద్దతు**

**తిరుపతి, మే 12(నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా 14 రోజులుగా నిరవధికంగా సమ్మెలో ఉంటూ పోరాడుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను మానవతా దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా తిరుపతిలోని డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద మద్దతు ప్రకటించి మురళి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్) అసోసియేషన్ ఏపీ ఎంసీఏ ఆధ్వర్యంలో గత 14 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సిహెచ్ ఓలు పోరాడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ఆరు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని, జాబ్ చార్ట్ రూపొందించాలని బకాయిలు లేకుండా వేతనాలు, అద్దె చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారని కందారపు మురళి ఈ సందర్భంగా ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సమూహాలకు ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యప్రసాద్ అవమానించటాన్ని కందారపు మురళి తీవ్రంగా తప్పుపట్టారు. ప్రభుత్వ చట్టాలను అమలు చేయాల్సిన మంత్రి తాము రూపొందించిన చట్టాలను అవహేళన చేస్తూ మీ వల్ల ఉపయోగం లేదు తొలగిస్తే రూ.500 కోట్లు మిగులుతుందని బాధ్యత రాహిత్యంగా మంత్రి మాట్లాడటం పై కందారపు మురళి తీవ్ర అభ్యంతరాన్ని తెలిపారు. మహిళలన్న విచక్షణ మరిచిపోయి మంత్రి చేసిన వ్యాఖ్యానం దారుణమని విమర్శించారు. చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయమని కోరడమే వారు చేసిన నేరమా అని ప్రశ్నించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లు జోక్యం చేసుకొని పరిష్కరించాలని కందారపు మురళి డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల న్యాయమైన పోరాటానికి సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా మద్దతు ప్రకటించిందని, ప్రభుత్వం పట్టించుకోకుంటే వారికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని మురళి తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నేతలు ఎస్ జయచంద్ర, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే కుమార్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రవిలు సంఘీభావం ప్రకటించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ యూనియన్ నాయకురాళ్లు సుమలత, మేరీ కృపావతి, సౌమ్య, ప్రవల్లిక, నళిని, ఫీబా, గాయత్రి, పున్యేన మాధురి, మోహన్, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## రుయా ఆసుపత్రిని తనిఖీ చేసిన అధికారులు



**తిరుపతి, మే 12 (నిఘా న్యూస్):** కమిషనర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఏపీ ఎంఎస్ ఐ డి సి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, జి.వీర పాండ్యన్, రుయా హాస్పిటల్ లో కొత్తగా నిర్మించిన సిటీ డయాగ్నోస్ సెంటర్ ని సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ, పెథాలజీ, ఎంఆర్ఐ,సిటీ, రేడియాలజీ డిపార్ట్ మెంట్ విభాగ అధిపతులను పిలిపించి, విభాగాల వారీగా అన్ని గదులను తనిఖీ నిర్వహించారు. అన్ని వసతులు ఉన్నవా లేదా ఇక ఏమైనా కావలసిన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో ఈ సిటీ డయాగ్నెస్సీ సెంటర్ ని ప్రజలకు ఉపయోగంలో తీసుకొని రావాలని, సూచనలు అందించారు. పై విషయాలన్నీ చర్చించుకుని మరొక మారు తనిఖీ నిర్వహించి పేద రోగులకు ఉపయోగకరంగా 24 x 7 కాలమాన ప్రకారం పేద ప్రజలకు, రోగ నిర్ధారణ పరీక్షల కోసం, ఈ సెంట్రల్ ల్యాబ్ ను ఉపయోగంలోకి తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరిటెండెంట్ డాక్టర్ జె రాధ, ఎస్వి వైద్య కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ మాధవి లత, డాక్టర్ శ్రీధర్, వైద్యులు, వైద్యాధికారులు, ఏపీ ఎం ఎస్ ఐ డి సి ఉన్నతాధికారులుమరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిఈఓ ఆఫీస్ ముందు యుటిఎఫ్ నిరసన




**విశాఖపట్నం, మే 12(నిఘా న్యూస్):** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేసారు. నగరంలో డీఈఓ ఆఫీస్ ఎదురుగా సోమవారం నిరసన చేపట్టారు.బదిలీలు పదోన్నతులు పాఠశాలల పునర్వ్యవస్థీకరణ తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు.ఈ నిరసన యూపీఎఫ్ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వైద్య సేవల్లో నర్సులదే కీలక పాత్ర

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత



**శంషాబాద్, మే 12 (నిఘా న్యూస్):** నర్సు వృత్తిని నిర్వహించే నర్సులు వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రికి వెన్నుముకగా ఉంటారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లతా నర్సుల సేవలను కొనియాడారు. శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లతా ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వేడుకలను నిర్వహించుకున్నారు. నర్సులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగతంగా కానీ, కుటుంబ పరంగా గాని నర్సులకు ఒత్తిడి ఉన్న కానీ, ఒత్తిడిని పైకి కనిపించకుండా చెరగని చిరునవ్వుతో రోగులకు వైద్య సేవలు అందిస్తూ, రోగులు త్వరితగతిన ఆరోగ్యంగా కోలుకునే వరకు కృషి చేస్తూ ఉంటారని వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంకాలమ్మకు ఆరణి మదన్ పూజలు



**తిరుపతి, మే 12 (నిఘా న్యూస్):** జాతరను పురస్కరించుకొని స్థానిక అంకాలమ్మ దేవస్థానం నందు కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు సోమవారం ఎమ్మెల్యే తనయుడు ఆరణి మదన్ మోహన్ అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ఎస్ కే బాబు, కిషోర్, కొండరాజు, హేమకుమార్, బాలాజీ, సూర్య కుమారి, రాధా, నటరాజ్, గోవిందు, చందన, మాలతి తదితరులు పాల్గొన్నారు.



## అతిథి గృహాలు రిసార్ట్స్ లను చెక్ చేసిన పోలీసులు

**చింతూరు, మే 12 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని రిసార్ట్ ల యాజమాన్లకు సోమవారం పలు సూచనలు చేశారు. మద్యం సేవించడం, గంజాయి సేవించడం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలని యాజమాన్లకు తెలియజేశారు. అనంతరం అతిథి గృహాలకు కస్టమర్లు వచ్చినప్పుడు ప్రతి వ్యక్తి పేరు,ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, నమోదు చేసిన తర్వాత వారికి గదులు కేటాయించాలని రిసెప్షన్ బుక్కులో కచ్చితంగా వారి వివరాలు నమోదు చేయాలని అతిథి గృహాలు యజమానులకు తెలియజేశారు. అనంతరం కొత్త వ్యక్తులు , అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా అతిథి గృహాలకు వస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎస్సై సాదిక్ అతిథి గృహ యజమానులందరికీ తన ఫోన్ నెంబర్ 9440900757 తెలియజేశారు.

## గోపరాజుపల్లిలో వీర జవాన్‌కు నివాళులు



**వలిగొండ, మే 12(నిఘా న్యూస్):** వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామంలో వీర జవాన్ మురళి నాయక్ కు అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన మండల నాయకులు మేడి కుమార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి మాట్లాడుతూ భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన మహనీయుడు మురళి నాయక్ తల్లిదండ్రులకు ఒకే కుమారుడైన భారతదేశం కోసం త్యాగం చేసిన మహనీయుడు వీర జవాన్ మురళి నాయక్ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కోమటిరెడ్డి మల్లారెడ్డి గాజుల వెంకటేశం పాలకూర్ల స్వామి పాలకూర్ల మచ్చగిరి పాలకూర్ల అంజయ్య పాలకూర్ల రమేష్ రుద్రపెల్లి రాజు పులగూర్ల శంకర్ రెడ్డి సలిగంజి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సదస్సులో ప్రతి సమస్యకు పరిష్కారం

### తహసీల్దార్ షేక్ అష్రుపున్నీసా బేగం



**బెల్లంకొండ, మే 12 (నిఘా న్యూస్):** రైతులు రైతు సదస్సుల కార్యక్రమాల్లో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ షేక్ అష్రీమున్నిసా బేగం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో 2మంది అర్జీలు సమర్పించారని వాటిని పరిశీలించి త్వరగాతిన పరిష్కారం చూపుతామన్నారు.ఈ కార్యక్ర మంలో రెవిన్యూ సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు

## సాదా సీదాగా.. రోడ్డుపై బండి వద్ద టిఫిన్ చేసిన ఖమ్మం ఎంపీ



**అశ్వారావుపేట, మే 12 (నిఘా న్యూస్):** హంగు ఆర్భాటానికి దూరంగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమయ్యే ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి. సోమవారం ఉదయం రోడ్డు వెంట టిఫిన్ బండి వద్ద దోస తిన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి వెళుతూ పోలీస్ స్టేషన్ రింగ్ సెంటర్ లో ఆగారు. రోడ్డు వెంట ఉన్న టిఫిన్ బండి వద్దకు ఓ సామాన్యుడి మాదిరి గా వెళ్లి హాఫ్ దోస, సింగల్ ఇడ్లీ తినగా సార్ భలే సింపుల్ అంటూ స్థానికులు ఒకి%శీ%త ఆశ్చర్యంగా చూశారు. అక్కడున్న స్థానిక ఆదివాసీ యువతను ఆప్యాయంగా పలకరించగా వారంతా ఎంపీ తో సెల్ఫీలు తీసుకుని ఆనందించారు.

### మార్గదర్శకాలు లేకుండా

# కుల గణనకు ఆమోదం

### పహల్గామ్ ఉగ్రవాదులను భారత్ కు అప్పగించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




**కడప, మే 12 (నిఘా న్యూస్):** పోరుమామిళ్ల లోని డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ భవన్ నందు సిపిఎం పోరుమాల మండల కమిటీ విస్తృత సమావేశం కామ్రేడ్ ఎన్.బైరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రదాడిని దేశ ప్రజలందరూ ఖండిస్తున్నారని, ఉగ్రవాదానికి మతం లేదని, కఠినంగా ఎదుర్కోవాలని, ఉగ్రవాద స్థావరాలు నిర్దిష్ట లక్ష్యంతో పూర్తిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సహకారంతో తొలగించాలని ఆయన పిలుపునిచ్చారు. పహల్గాం దుర్ఘటనను ఆసరా చేసుకుని దేశంలోని మనువాదులు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలు చేస్తున్నారని వాటిని ప్రజలు సమైక్యత, శాంతితో తిప్పి కొట్టాలన్నారు. కుల గణనకు మార్గదర్శకాలు ప్రకటించకుండా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని దేశ ప్రజల వాస్తవ పరిస్థితి క్షేత్రస్థాయిలో తెలుసుకోవటానికి అనుగుణంగా మండల కమిషన్ 40 సిపారసులు జనగణనలో కులగనన చేసేటప్పుడు ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్.గౌసియా బేగం, మండల కమిటీ సభ్యులు శ్రీనివాసులు, మేరీ, ఓబులమ్మ, రవి, శాఖ కార్యదర్శిలు రహమత్ , రఫెల్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈటల గురించి మాట్లాడే అర్హత జగ్గారెడ్డికి లేదు



**చేవెళ్ల, మే 12 (నిఘా న్యూస్):** మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు బీజేపీ నేత ఈటల రాజేందర్ గురించి జగ్గారెడ్డికి మాట్లాడే అర్హత లేదని బీజేవైఎం చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు తెలుగు క్రిష్ణమోహన్ అన్నారు. ఈటల రాజేందర్ ప్రజల మనిషి, ఆయనంటే పార్టీలకతీతంగా చాలా మంది మేధావులు, రాజకీయ నాయకులకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. అలాంటి నిజాయితీ గల ప్రజా నాయకుడిని అగౌరవంగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి నాలుకకు ఎంతొస్తే అంత మాట్లాడితే కబర్దార్ అని హెచ్చరించారు. నీ రాజకీయ జీవితం ఏంటో రాష్ట్ర ప్రజానికానికి తెలుసని ఎద్దేవా చేశారు. ఈటల ఎంతో మేధస్సు కలిగిన రాజకీయ నాయకులన్నారు. ఆయన అనుభవంలో జగ్గారెడికి ఆవగింజంత మంచితనం, అనుభవం లేదని తేల్చి చెప్పారు. ఇలాంటి మాటలు మాట్లాడే జగ్గారెడ్డి లాంటి వ్యక్తికి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఒకరి గురించి మాట్లాడే ముందు అనవసర ప్రగల్భాలు మాట్లాడే ముందు ఒకసారి నీ జీవితాన్ని తిరగేసుకుని గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈటెల రాజేందర్ గురించి మాట్లాడన మాటలకు జగ్గారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే బీజేపీ ప్రతి కార్యకర్త ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ శోభయాత్ర



**రంగసాయిపేట, మే 12 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల ఖిలా వరంగల్ మండల పరిధిలోని తిమ్మాపూర్లో నూతనంగా ముదిరాజ్ కులస్తులకు ఇలవేల్పైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. నూతన పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభ కార్యక్రమం సోమవారం రంగసాయిపేట ప్రాంత పురోహితులు వేలిదే ప్రదీప్ శాస్త్రి ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల వేదమంత్రాలతో ప్రారంభించారు. గణపతి పూజ గోపూజ, పూర్వంగవీధి, శోభాయాత్ర పెద్దమ్మ తల్లి విగ్రహ శోబయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో డీజే పాటలతో మైకులతో గ్రామమంతా పెద్దమ్మ తల్లి నామస్మరణతో మారు మోగింది. గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని వ్రతానికి నీలాభిషేకం చేసి మంగళారతులతో స్వాగతం పలికారు తిమ్మాపురంలో ఆడపడుచులతో పండుగ వాతావరణం ఏర్పడింది. మధ్యాహ్నం అగ్ని ప్రతిష్టాపన, అంకురార్పణ, ప్రతిష్ట యాగ రామము రాంబము, సాయంత్రం సామూహిక కుంకుమార్చన అనంతరం జలాధివాసము,ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు నూతన రాగి బిందెలో నీళ్లను తీసుకొని నెత్తిపై ధరించి ఊరు వాడ పిల్లజల్ల గొడ్డు గోదా అంతా చల్లంగా చూడు తల్లి అంటూ ఇంటి నుండి ఆలయ వరకు నినాదాలు చేస్తూ ఆలయానికి చేరుకొని అమ్మవారికి జలాభిషేకం చేశారు.



## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం

**ఉప్పల్, మే 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ బీరప్ప గడ్డ లోని శ్రీ తేనె లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. కళ్యాణోత్సవానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అనంతరం అన్నదానం, ఊరేగింపు, తదితర కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధులు నిర్వహించారు. కార్యక్రమంలో చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,ఆగం రెడ్డి,అమరేశ్వరి, సుశీలమ్మ, గీత, సుబ్బారావు, నాగరాజు, టైలర్ బాలరాజ్ పాల్గొన్నారు.

## సమస్య వస్తే... ఏ సమయంలో నైనా ఫోన్ చేయండి

### మధిర టౌన్ ఎస్ హెచ్ఓ డి.రమేష్




**మధిర, మే 12 (నిఘా న్యూస్):** పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు గంజాయి వినియోగం,విక్రయానికి అడ్డుకట్ట వేయడం, మహిళలు,బాలికలపై దాడులు, వేధింపులు అరికట్టడం,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించినట్లు మధిర టౌన్ఎస్ హెచ్ఓ, డి.రమేష్ తెలిపారు. మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రమేష్ సోమవారం టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.మధిర టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ పై ప్రత్యేక నిఘా ఉంచుతా మన్నారు.శాంతి భద్రతల పరిరక్షణకు,అసాంఘిక కార్యకలాపాల నివారణకు కృషి చేస్తానన్నారు.పోలీస్ స్టేషనలకు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూస్తామన్నారు.అనుమానిత వ్యక్తుల కదలి కలపై నిఘా పెంచుతామన్నారు. గంజాయి అమ్మిన తాగిన,మహిళలను, బాలికలను వేధించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రివేళ ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా సమస్య వస్తే ఏ సమయంలోనైనా నాకు ఫోన్ చెయ్యవచ్చని తెలిపారు.

## ఈటలపై జగ్గారెడ్డివి అహంకార వ్యాఖ్యలు



**బోడుప్పల్, మే 12 (నిఘా న్యూస్):** అనుక్షణం పేదల సంక్షేమం కోసం, నిస్సహాయుల భరోసా కోసం వారి పక్షాన నిలిచి పోరాటం చేస్తున్న ప్రజానాయకుడు ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని వారి యంత్రంగాన్ని ప్రశ్నిస్తున్న విధానాన్ని జీర్ణించుకోలేక తీవ్ర స్థాయిలో వారిని దూషించడం మంచి పద్ధతి కాదు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను నిందించే ముందు జగ్గా రెడ్డి గతంలో రేవంత్ రెడ్డిని ఎన్ని రకాలుగా దూషించారో పరిశీలించుకోవాలని భాజపా రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్ అన్నారు. నేనే ముఖ్య మంత్రిని అవుతానని స్వయంగా ప్రకటించుకున్న జగ్గా రెడ్డి బీజేపీలో ఈటల పదవి బాధ్యతలగురించి ప్రస్తావించడం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలెంతో చెప్పేందుకు ప్రెస్ మీట్ పెట్టలేక, ఈటల గురించి ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఆయనను వ్యక్తిగతంగా దూషించి దాని ద్వారా లబ్ది పొందాలనుకోవడం జగ్గారెడ్డి రాజకీయ అసహనాన్ని తెలియజేస్తుందన్నారు. రాజకీయాలలో వ్యక్తిగత దూషణలు తగ్గించుకొని ప్రజల సమస్యల సాధనపై, ప్రజల సంక్షేమంపై దృష్టిపెడితే బాగుంటుందన్నారు. ప్రజలు మీ గురించి బాగా తెలిసే మిమ్ములను తిరస్కరించారన్న సంగతి మర్చిపోవద్దన్నారు. మాట్లాడే విధానం మార్చుకోకుండా మా వ్యాఖ్యలు మా విధానం ఇలాగే ఉంటుందని మొండిగా, మూరంగా, అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలే బుద్ధి చెప్పేరోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అప్పగింత



**తూప్రాన్, మే 12 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 11 సెల్ ఫోన్ లను సిఇఐఆర్ అనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తస్కరించిన వారి వద్ద నుండి వాటిని స్వాధీనపరచుకొని తిరిగి పోగొట్టుకున్న ఫోన్లు కోల్పోయిన ఫోన్ బాధితులకు తూప్రాన్ సిఐ. రంగా కృష్ణ ఎస్సై శివానందం ఆధ్వర్యంలో అందించడం జరిగింది ఈ ఫోన్ లను రికవరీ చేయడంలో కీలకపాత్ర వహించిన క్రైమ్ టీం కృష్ణ, దుర్గేష్ లను సిఐ రంగా కృష్ణ అభినందించారు.

## బ్యాంకర్స్‌తో సమావేశమైన మున్సిపల్ కమీషనర్



**బాలాపూర్, మే 12 (నిఘా న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంపై బ్యాంకర్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు చెందిన అఫీషియల్స్, వార్డ్ ఆఫీసర్లతో బడంగ్పేట్ కమీషనర్ పి సరస్వతి సమావేశం నిర్వహించారు. ఈ పథకానికి ఎస్సీ 560, ఎస్టీ 250, బీసీ 1208, ఈబీసీ 154, ముస్లిం మైనారిటీ 191, క్రిస్టియన్ మైనారిటీ ల నుండి 22 కాగా మొత్తం 2385 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఐతే బడంగ్పేట్ కార్పొరేషన్ నుండి వచ్చిన దరఖాస్తులను స్క్రూటీని చేసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అర్హులైన అభ్యర్థులను ఎంపికచేసి కార్పొరేషన్ కు పంపాలని కమీషనర్ వారికి సూచించారు.

## కల్వర్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### ప్రమాదంలో గాయపడ్డ 30 మంది ప్రయాణికులు



**చంద్రగిరి,మే 12(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, అగరాల వద్ద పూతలపట్టు - నాయుడుపేట. జాతీయ రహదారిపై కలవర్టును ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదం ఆదివారం అర్ధరాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో 30మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వేలూరు నుంచి ఆదివారం రాత్రి 40మంది ప్రయాణికులతో తిరుపతికి వస్తుండగా ఆదివారం రాత్రి 11.45 నిమిషాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతున్న డ్రైవర్ రాజారెడ్డి నిద్ర మత్తుతో కన్ను మూయ డంతో బస్సు కల్వర్టు దిమ్మెను ఢీకొట్టడంతో భారీ శబ్దం ఏర్పడింది. బస్సు డ్రైవరు రాజారెడ్డి, కండక్టర్ హరికృష్ణ లతో పాటు మరో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలినవారికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. డ్రైవర్ రాజారెడ్డి అమర హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్య పరిస్థితి విష్మయంగా ఉన్నట్లు సమాచారం. భారీ శబ్దానికి వాహనదారులు, స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రయాణికులను బస్సులో నుంచి బయటికి దింపి, సమాచారాన్ని చంద్రగిరి పోలీసులకు అందజేశారు. చంద్రగిరి సుబ్బరామిరెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని బస్సులో ఇరుక్కున్న ప్రయాణికులను చాకచకంగా బయటకి తీశారు. క్షతగాత్రులను ప్రథమ చికిత్స నిమిత్తం చంద్రగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు 108 వాహనం ద్వారా తరలించారు. మరి కొంతమందిని నేషనల్ హైవే అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయా హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుబ్బరామిరెడ్డి తెలిపారు.

# జిహెచ్ఎంసి పబ్లిక్ టాయిలెట్లలో టీ కొట్టు

**• నెలకు ఐదు వేలు అద్దె చెల్లిస్తున్నా నంటున్న నిర్వాకుడు • పబ్లిక్ టాయిలెట్ దర్జాగా కబ్జా • పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు**




**ఉప్పల్, మే 12(నిఘా న్యూస్):** ప్రభుత్వ పథకాల కింద నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు కొందరికి ఆదాయ మార్గంగా మారాయి. ప్రజా సౌకర్యాలు లాభార్జన కేంద్రాలుగా మారుతున్న దారుణ పరిణామం ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం నిధులు వెచ్చించి నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లలో కొందరు వ్యక్తులు అక్రమంగా టీ స్టాళ్ళు, పాన్ షాప్ లు నడుపుతున్న జిహెచ్ఎంసి అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్ చౌరస్తా సమీపంలో జిహెచ్ఎంసి వేలాది రూపాయలు వెచ్చించి పబ్లిక్ టాయిలెట్లను నిర్మించింది. చిలుక నగర్ చౌరస్తాలో నాచారం వెళ్లే మార్గంలో ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, నాచారం మల్లాపూర్ పారిశ్రామిక వాడల్లో పనిచేసే మహిళలు పురుషుల కోసం ఈ పబ్లిక్ టాయిలెట్ నిర్మించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ పబ్లిక్ టైటిల్ టాయిలెట్లలో ఏకంగా ఓ వ్యక్తి టీ కొట్టును నడిపిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఓవైపు ఓపెన్ చేసి టీ కొట్టు నడిపిస్తుండగా మరోవైపు టాయిలెట్లకు తాళాలు వేసి ఉండడం గమనార్హం. టీ స్టాల్ నడుపుతున్న నిర్వాహకుడు అధికారులకు అద్దె చెల్లిస్తున్నట్లుగా చెబుతుండడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది ప్రత్యేకంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ దందా ఎక్కువగా కనిపిస్తోంది. ఈ టాయిలెట్ల నిర్వహణ బాధ్యత ఎవరిది. ప్రజా సౌకర్యాల కోసం నిర్మించిన టాయిలెట్లను కమర్షియల్‌గా మార్చిన వారిపై చర్యలు ఎందుకు లేవు. ప్రజా సౌకర్యాలు ప్రజలకే అందుబాటులో ఉండాలే గానీ, కొందరి వాణిజ్య వేదికలుగా మారకూడదు. తక్షణం చర్యలు తీసుకుని ఈ దందాను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు.

# జాతీయ సెయిలింగ్‌లో తెలంగాణకు స్వర్ణాలు

### ఆరు పథకాలతో సత్తా చాటిన రాష్ట్ర సెయిలర్లు



**హైదరాబాద్, మే 12 (నిఘా న్యూస్):** జాతీయ జూనియర్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్స్ నాలుగు బంగారు పతకాలు సాహా ఆరు పతకాలతో సత్తా చాటారని హైదరాబాద్ యాచ్ క్లబ్ అధ్యక్షుడు, కోచ్ సుహీమ్ షేక్ సోమవారం తెలిపారు. ముంబైలోని మార్వేలో జరిగిన ఈ టోర్నీలో హైదరాబాద్ రసూల్‌పురాలోని ఉద్భవ్ స్కూల్ కు చెందిన లాహిరి కొమరవెల్లి అండర్-16 సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం సాధించిందన్నారు. మొత్తం 9 రేసుల రెగెట్టాలో 4 రేసుల్లో మొదటి స్థానం, రెండు రేసుల్లో రెండో స్థానంతో 13 పాయింట్లతో 2025 జాతీయ ఛాంపియన్‌గా నిలిచిందన్నారు. అదే స్కూల్‌కు చెందిన తనూజ కామేశ్వర్, శ్రవణ్ కత్రావత్‌లు జూనియర్ డబుల్ హ్యాండర్ విభాగంలో చివరి రోజు రెండు రేసులను గెలిచి నేషనల్ చాంపియన్స్ అయ్యారన్నారు. అండర్-15 బాలుర విభాగంలో బన్నీ బొంగూర్ బంగారు పతకం నెగ్గగా, రిజ్వాన్ మహమ్మద్ రజతం, రవి కుమార్ కాంస్యం గెలిచినట్లు చెప్పారు. మొత్తంగా అండర్-16 సబ్ జూనియర్స్ పోడియంపైకి వచ్చిన ఆరుగురు సెయిలర్లలో ఐదుగురు తెలంగాణ క్రీడాకారులే కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.











# బంధన్ హాస్పిటల్‌లో వైద్యం వికటించి వ్యక్తి మృతి




**వరంగల్, మే 12 (నిఘా న్యూస్):** బంధన్ ఆసుపత్రిలో బిఎఎమ్ఎస్, ఫామ్ డి డాక్టర్లు వైద్యం చేయడం వల్లే మహేందర్ రావు అనే వ్యక్తి మృతి చెందినట్లు ఆరోపిస్తూ బంధువుల ఆందోళనతో, హాస్పిటల్ లోనికి ఎవరిని అనుమతించని పోలీసులు. మృతుడి బంధువులు, పలువురిని హాస్పిటల్ లోనే ఉంచి తాళాలేసిన వైనం. మృతుడికి ముగ్గురు ఆడపిల్లలు గతంలో కూడా బంధన్ హాస్పిటల్ లో వైద్యం వికటించిన వైనం. గతంలో వచ్చిన ఫిర్యాదులపై స్పందించి ఉంటే ఈ మృతి జరిగేది కాదంటూ ఆవేదన వ్యక్తపరిచిన కుటుంబీకులు. ఈ వ్యవహారంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ విషయంపై స్పందించిన అధికారులు బంధున్ హాస్పిటల్ పై విచారణ చేపట్టిన హన్మకొండ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు.

# ఉప సర్పంచ్ ను హత్య చేసిన మావో యిస్టులు

### ఛత్తీస్ గడ్‌లో మావోయిస్టుల దుశ్చర్య



**చింతూరు, మే 12 (నిఘా న్యూస్):** చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజపూర్ జిల్లా ఊసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్య కర్త నాగ బండారిని గత అర్ధరాత్రి పదునైన ఆయు ధాలతో హత్య గావించారు. ఈ ఘటన ఆ ప్రాంతం లో భయాందోళనలు రేకెత్తించాయి. బీజాపూర్ ఎ ఎస్పి చంద్రకాంత్ గోకర్ణ ఇచ్చిన సమాచారం ప్రకా రం గత కొంతకాలంగా మావోయిస్టులపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపి ఆపరేషన్లు ముమ్మరంగా చేపట్టడం, ఐదు కిలోమీటర్లకు ఒక భద్రతా దళాల బేస్ క్యాంపును స్థాపించడం వల్ల మావోయిస్టులు దిక్కుతోచని స్థితిలో లొంగిపోతున్నారని, మరి కొంతమంది ఆపరేషన్ లో చనిపోయారని తెలిపారు. ఈ విధంగా జరుగుతుండటంతో తమ ఉనికి కోసం నాగబండారిని హత్య చేయటం శోచనీయమని పేర్కొన్నారు. ఆరు నెలల క్రితం నాగబండారి అన్న తిరుపతి బండారిని కూడా మావోయిస్టులు పట్టపగలే అందరూ చూస్తుండగానే హత్య గావించారన్నారు. హత్య విషయాన్ని గ్రామస్తులు తమకు ఫిర్యాదు చేశారని గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపినట్లు పేర్కొన్నారు.











Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com